


నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.


# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 232 • పేజీలు : 8 • బుధవారం 15 మే 2024 • వెల : రూ. 5.00 Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur|Ongole| Nellore Tirupati






## వారణాసిలో మోదీ నామినేషన్

- కాశీతో నా అనుబంధం ప్రత్యేకం
- వరుసగా మూడోసారి ఇక్కడినుంచే పోటీ
- కేంద్రమంత్రులు రాజ్‌నాథ్, అమిత్ షా, సిఎం యోగి
- ఎన్డీఏ నుంచి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ హాజరు
- ఎపిలో కూటమి గెలవబోతుందని ధీమా
- ఎన్‌డిఎకు 400 సీట్లు ఖాయమని వెల్లడి



**వారణాసి,మే 14 :** సార్వత్రిక ఎన్నికల పోరులో భాగంగా ప్రధాని మోదీ మంగళవారం తన సిటింగ్ నియోజకవర్గం వారణాసి నుంచి నామినేషన్ వేశారు. కీలక ఎన్డీఏ నేతలు వెంటరాగా.. ఉదయం జిల్లా మెజిస్ట్రేట్

మిగతా 7లో

## చివరి నిముషం బిల్లులను ఆపండి





- సొంత ప్రయోజనాల కోసం బిల్లుల చెల్లింపులు..
- గవర్నర్ నజీర్‌కు చంద్రబాబు నాయుడు లేఖ
- నిధులను జగన్ సొంత కాంట్రాక్టర్లకు చెల్లిస్తున్నారు
- పెద్ద ఎత్తున కాంట్రాక్టర్లకు నిధులు విడుదల చేశారు..

**అమరావతి,మే 14 (ఆంధ్రపత్రిక):** అపధర్మ వైసీపీ ప్రభుత్వం చివరి నిమిషంలో తన సొంత కాంట్రాక్టర్లకు నిబంధనలకు విరుద్ధంగా బిల్లులను విడుదల చేసేందుకు సిద్ధమైందని.. ఈ బిల్లులను తక్షణమే నిలిపి వేయాలని,ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం ఓ లేఖ రాశారు. లేఖలో చంద్రబాబు బిల్లుల వివరాలు తెలిపారు. లబ్దిదారులకు చెందాల్సిన నిధులను

మిగతా 7లో



## ఎన్నికల అధికారుల్ని సంప్రదించారా?

- ఎన్నికల నియమావళి ఉల్లంఘించిన ప్రధాని..
- సుప్రీంలో పిటిషన్ వేయగా తిరస్కరించిన న్యాయస్థానం
- ఈసికి ఫిర్యాదు చేయాలని సుప్రీంకోర్టు సూచన

**న్యూఢిల్లీ,మే 14 :** ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారని ఆరోపిస్తూ.. ఎన్నికల్లో పోటీ చేయకుండా ప్రధాని నరేంద్ర మోదీపై

మిగతా 7లో

## తగ్గిన బంగారం ధరలు



**న్యూఢిల్లీ, మే 14 :** సామాన్య జనాలకు బంగారం ధరలు చుక్కలు చూపెడుతున్నాయి. దీంతో బంగారం కొనాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. ఇప్పటికే తులం బంగారం(24 క్యారెట్) రూ.72 వేలు దాటి పరుగులు పెడుతోంది. దీంతో బంగారం అందని ద్రాక్షగా మారింది. ఈక్రమంలో

మిగతా 7లో

## ప్రసంగాలతో జాగ్రత్త

### అగ్రనేతలకు ఇసి హెచ్చరిక




**న్యూఢిల్లీ,మే 14 :** దేశంలో లోక్‌సభ ఎన్నికల సందడి కొనసాగుతోంది. మొత్తం ఏడు విడతల పోలింగ్‌లో ఇప్పటివరకు నాలుగు విడతలు ముగిశాయి. మరోవైపు.. ప్రచారంలో భాగంగా ప్రధాన పార్టీలు తమదైన విమర్శనాస్త్రాలతో ప్రత్యర్థులపై

మిగతా 7లో

## 13 ఎంపి స్థానాలు గెలవబోతున్నాం

### - కంటోన్మెంట్‌లో 20 వేల మెజార్టీ సాధిస్తున్నాం - రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, మే 14 (ఆంధ్రపత్రిక):** లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 13 ఎంపీ సీట్లు వస్తాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికలు ముగిశాయని... ఇక తన దృష్టి అంతా పరిపాలన పైనే అని తెలిపారు. బీఆర్ఎస్ ఎలక్షన్ ఎలా చేసిందనే దానిని బట్టి రిజల్ట్ ఉంటుందని చెప్పుకొచ్చారు. మంగళవారం

మిగతా 7లో

## ఓటమి భయంతో దాడులు



- పులివర్తి నానిపై దాడి అమానుషం
- ఎన్నికల వ్యవస్థలో గెలుపు ఓటములు సహజం
- తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్

7లో

## ఇప్పటికే 270 సీట్లు గెలిచేసాం..?

- 400 సీట్లు లక్ష్యం కోసం పోరాడుతున్నాం
- పౌరసత్వం అనేది కేంద్ర ప్రభుత్వానికి ఉన్న విశిష్ఠ అధికారం
- బెంగాల్ ప్రచారంలో అమిత్ షా వెల్లడి



**న్యూఢిల్లీ,మే 14 :** లోక్‌సభ ఎన్నికల్లో మోదీ ఇప్పటికే 270 సీట్లు గెలిచినట్టు తాను చెప్పగలనని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. నాలుగు దశల్లో అవసరమైన సీట్లు గెలిబోతున్నామని అన్నారు. 400కు

మిగతా 7లో

## ఏపీలో పెరిగిన పోలింగ్ శాతం




- పోస్టల్ బ్యాలెట్‌తో కలిపి మొత్తం 81 శాతం పోలింగ్ నమోదు..
- ఏపీ ఎన్నికల ప్రధానాధికారి ముకేశ్‌కుమార్ మీనా

7లో

## కాల్వల నిర్వహణపై దృష్టి పెట్టండి

**అమరావతి, మే 14 (ఆంధ్రపత్రిక):** గత ఐదేళ్లుగా అధ్వాన్నంగా తయారైన కాలువల నిర్వహణను తక్షణమే చేపట్టాలని జనసేన డిమాండ్ చేసింది. యుద్ధ ప్రాతిపదికన కాలువలకు మరమ్మతులు చేపట్టాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ డిమాండ్ చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాలువల నిర్వహణ పనులపై గత అయిదేళ్లుగా దృష్టిపెట్టలేదని విమర్శించారు. సాగు నీటి అవసరాలు తీర్చే

మిగతా 7లో



- ఐదేళ్లుగా పూడికతో పేరుకుపోయిన కాల్వలు
- జనసేనాని పవన్ కళ్యాణ్

## తిరుపతిలో తీవ్ర ఉద్రిక్తత..



- చంద్రగిరి టీడీపీ అభ్యర్థి పులివర్తి నానిపై దాడి
- ఇవిఎంలను తరలిస్తుండగా వైకాపా నేతలు దాడి
- ఇరువర్గాలను చెదరగొట్టిన ఏపీ పోలీసులు..

**తిరుపతి,మే 14 (ఆంధ్రపత్రిక):** ఏపీలో పోలింగ్ జరిగాక కూడా వైఎస్సార్సీపీ దాడులు సాగాయి. ఎన్నికల కమిషన్ ఎన్నిచర్యలు తీసుకుంటున్నా వైసీపీ నేతల్లో మాత్రం మార్పు రావడం లేదు. ఏపీ వ్యాప్తంగా జరిగిన పోలింగ్‌లో వైసీపీ పలు కుట్రలు పన్నింది. పలు

మిగతా 7లో

## పెరిగిన మామిడి ధరలు



- దిగుబడుల తగ్గాయంటున్న వ్యాపారులు
- సామాన్యులకు మామిడిపండ్లు ఇప్పట్లో దొరికే పరిస్థితి లేదు
- మార్కెట్లోకి మామిడి పండ్లు ఎక్కువగా వస్తేనే ధరలు కాస్త తగ్గే అవకాశం

**అమరావతి, మే 14 (ఆంధ్రపత్రిక):** మామిడి పండ్ల ధరలు బేజారెత్తిస్తున్నాయి. సీజన్ ఆరంభమై ఇప్పుడిప్పుడే మార్కెట్లోకి

మిగతా 7లో





## పిఠాపురంలో గెలుపు ఎవరిది..!

- పిఠాపురంలో పవన్ కళ్యాణ్ గెలుపు ఖాయమేనా..?
- వైసీపీ నుంచి వంగా గీత గెలిచే అవకాశం..?

**అమరావతి, మే 14 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్‌లో లోక్ సభ ఎన్నికలతో పాటు అసెంబ్లీ ఎన్నికలు ముగిశాయి. సోమవారం అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల పోలింగ్ జరిగింది. ఇప్పుడు ఏపీ ప్రజ లంతా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిఠాపురంలో గెలుస్తాడా లేదా అనేదిపై

మిగతా 7లో

## జగన్ విదేశీ పర్యటనకు కోర్టు అనుమతి

- 17 నుంచి జూన్ 1 వరకూ జగన్ విదేశీ పర్యటన
- ఎన్నికల కౌంటింగ్‌కు మూడు రోజుల ముందు రాష్ట్రానికి తిరిగి రాక



**అమరావతి, మే 14 (ఆంధ్రపత్రిక):** ఏపీ సీఎం వైఎస్ జగన్ నిన్నమొన్నటివరకూ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్

మిగతా 7లో

## కవితకు మరోమారు నిరాశ

- 20వ తేదీ వరకు కస్టడీ పొడిగింపు



**న్యూఢిల్లీ, మే 14 :** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బెయిల్ ఆశించిన బీఆర్ఎస్ కవితకు మరోసారి నిరాశే ఎదురైంది. ఆమె బెయిల్ ఇవ్వని కోర్టు

మిగతా 7లో



ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు


# కొత్త జోళ్ళు!

చదవడం అనే ప్రక్రియ తరతరాలుగా రకరకాలుగా పరిణామం చెందుతూ వస్తోంది. జ్ఞాన సముపార్జన ఒకప్పుడు కేవలం వినికిడి ద్వారానే జరిగేది.ఆ తర్వాత తాళపత్ర గ్రంథాలు వచ్చాయి. ప్రింటింగ్ టెక్నాలజీ అందుబాటులోకి వచ్చాక పుస్తకాలు చేతికి వచ్చాయి. ఆధునిక సాంకేతికత అభివృద్ధి చెందుతూ వస్తున్న దశలో పుస్తకాలు సరికొత్త రూపాలను సంతరించుకుంటున్నాయి. నేటి డిజిటల్ యుగంలో చదువుకొనే విధానమే మారిపోయింది. చేతిలో పుస్తకం పట్టుకొని చదవడంలో ఉండే మజాయే వేరనే తరాలు ఇంకా వున్నాయి.ముద్రణ జరిగిన పుస్తకం పదిమందికి చేరవేయడంలోనూ అనేక సేవలు, సౌకర్యా లు అందుబాటులోకి వచ్చాయి. ఆ యాప్ డౌన్ లోడ్ చేసుకొని, ఇంటి అడ్రస్ లొకేషన్ షేర్ చేస్తే బైకుపై వచ్చి,వెంటనే ఆ పుస్తకాన్ని అందించే సేవలు వచ్చేశాయి. ఈ సేవలు ఇంకా పెద్ద పెద్ద నగరాలకే పరిమితమై ఉన్నాయి.నగరాలకు, పట్టణాలకు విస్తరణ జరగాలంటే మరికొంతకాలం ఆగాల్సిందే. దేశ ప్రజలు ఆ దేశంలోనే ఉండడం లేదు. ఉద్యోగ,ఉపాధి కోసం ఇతర దేశాలకు తరలి పోతున్నారు.మాతృభాష పుస్తకాలతో పాటు ఇంగ్లిష్ వంటి ఇతర భాషల పఠనం కూడా పెరుగుతోంది. సోషల్ మీడియా, డిజిటల్ టెక్నాలజీ అందరి చేతుల్లోకి వచ్చేసింది. ఈ నేపథ్యంలో ఈ –బుక్ రీడింగ్ పెరిగిపోతోంది.పిడిఎఫ్ రూపంలో చాలా పుస్తకాలు ఉచితంగానే పాఠకులకు చేరుతున్నాయి. సినిమా రిలీజైన కొన్ని గంటల్లోనే పైరసీ వీడియోలు అందుబాటులోకి వచ్చినట్లు,పుస్తకం ప్రింట్ అయిన కొంతసేప ట్లోనే పిడిఎఫ్ రూపంలో అందరి చేతుల్లోకి వస్తుంది. దీని వల్ల ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి పుస్తకాలు ముద్రిస్తున్నవారికి పెద్ద అన్యాయం జరుగుతోంది. దీని కోసం అందరూ కోర్టుల మెట్లు ఎక్కలేరు కదా. ఇది ఇలా ఉండగా డబ్బులు ఇచ్చి,అధికారికంగా పుస్తకాన్ని డిజిటల్ రూపంలో కొనుక్కొని చదువుకోవచ్చు. ఈ విధానం ఇంకా మనవంటి దేశాలలో పెరగాల్సివుంది. పిడిఎఫ్ తో పాటు పిడిబీ,డాక్స్, ఈపీయూబీ వంటి అనేక మార్గాలు నేడు మన మధ్య ఉన్నాయి. సాధారణంగా ఈ –బుక్ రీడర్లు ఎక్కువ మంది ఫోన్స్ కంటే ట్యాబ్‌లనే ఉపయోగిస్తున్నారు. ఇలా చదవడం వల్ల కళ్ళపై పెద్దగా ఒత్తిడి పెరగదని వారి అభిప్రాయం. ఇటువంటి పాఠకులను ఆకర్షించే విధంగా మార్కెట్ లోకి కొత్తగాఈ–బుక్ రీడర్ కళ్ళజోడు అందుబాటులోకి రానుంది. సోల్ రీడర్ అనే కంపెనీ దీనిని రూపొందిస్తోంది.దీని ధర 350 డాలర్ల వరకూ ఉంటుందని సమాచారం.ఈ కళ్ళజోడు అందుబాటులోకి వస్తే సుఖంగా చదువుకోవచ్చన్నమాట! కూలింగ్ కళ్ళజోడు లాగానే ఉంటుందని చెబుతున్నారు. కిండిల్ వంటి ఈ –రీడర్లతో ఎక్కువసేపు చదువుతున్న వారిని మనం చూస్తున్నాం. మామూలు పుస్తకాలు లాగానే పేజీలను తిరగేస్తూ చదువుతుంటారు. సరికొత్తగా మార్కెట్ లోకి రాబోయే ఈ –బుక్ రీడర్ కళ్ళజోడు వల్ల మరింత ఏకాగ్రతగా చదువుకోవచ్చు.ఈ కళ్ళజోడు పెట్టుకుంటే అక్షరాలు తప్ప ఇంకేమీ కనిపించవు. మామూలుగా ఈ –బుక్ చదవాలంటే మొబైల్, ట్యాబ్ చేతితో పట్టుకోవాలి. ఈ కళ్ళజోడు ఉంటే అవసరం లేదు. తలకు తగిలించుకుంటే చాలు. కంటి చూపుకు తగ్గట్టుగా డయాప్టర్ సర్దుబాటు కూడా ఉంటుంది. ఈ –కళ్ళజోడు ఉంటే వేరే కళ్ళ జోడు, కాంటాక్ట్ లెన్స్ అవసరంలేదని అంటున్నారు. కూర్చొని, పనుకొని ఎలాగైనా చదువుకోవచ్చు.రిమోట్ కూడా ఉంటుంది. దాని ద్వారా కావాల్సిన పేజీల దగ్గర ఆపేయవచ్చు. ఇది సోలార్ బ్యాటరీ సహాయంతో పనిచేస్తుంది.ఒక్కసారి ఛార్జ్ చేసుకుంటే సుమారు 30గంటల పాటు వాడుకోవచ్చు.సుఖాలకు మరిగిన మనిషికి ఇలాంటివి ముందు ముందు ఇంకేమేమి వస్తాయో! చూద్దాం. ఏది ఏమైనా చదవడం ఒక కళ. జ్ఞానం పొందడం ఒక అవసరం. అంతకు మించి ఆనందం!అందుకే "జ్ఞానానందమయం దేవం" అన్నారు.సాంకేతికతకు సాహో!

## సంగీత సాహిత్యాల నిధి

# సామల సదా శివ

ఆయన పుట్టింది, పెరిగింది పల్లెటూరులో. మనకు పల్లెటూళ్ళు చాలా ఉన్నాయి. పల్లెటూళ్ళు ప్రగతికి, ప్రతిభకు దూరంగా ఉంటాయని ప్రతీతి. ఆయన జన్మించిన 'తెలుగు పల్లె' ఒక కుగ్రామం. ఆ గ్రామంలో ఉన్నవి 18 గుడిసెలు మాత్రమే. ఆ గుడిసెల్లోనే ఆయన జన్మించారు. అయినా వివిధ భాషల్లో సాహిత్య శిఖరాలధిరోహించారు. సాహిత్య శిఖరమయ్యారు. బహు భాషా కోవిదుడయ్యాడు. అనువాదాల మేరుపర్వతమయ్యాడు. పాఠశాల విద్యార్థులకు పాఠ్యాంశాలు అందించే స్థాయికి ఎదిగాడు. విద్యార్థులను ఉన్నతులుగా, ఉత్తములుగా తీర్చిదిద్దాడు. ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చాడు. వందల సంఖ్యలో ఉర్దూ, తెలుగు భాషల్లో వ్యాసాలు రాశాడు. ఆకాశవాణిలో వందల ప్రసంగాలు చేశాడు. పదుల సంఖ్యలో పుస్తకాలు రాశాడు. సాహిత్య అకాడెమీ పురస్కారం అందుకున్నాడు. విశ్వవిద్యాలయాల నుంచి డాక్టరేట్లు అందుకు న్నాడు. ఇన్ని ప్రత్యేకతలకు, ప్రాధాన్యతలకు సాక్షిగా నిలిచిన ఆయనకు చచ్చిపోయే వరకు పల్లెటూరి 'పంచె కట్టు' అంటే ఇష్టం. అది ఖద్దరు పంచె అయి ఉండాల్సిందే! చిన్నతనంలో కడుపు మంట చల్లార్చిన 'జొన్న రొట్టె' అంటే మరీ ఇష్టం. "చూపు తీక్షణంగా ఉండాలి, ఆలోచన లోతుగా ఉండాలి, ఫలితం ప్రశంసనీయంగా ఉండాలి" అన్నదే ఆయన తపన, తాపత్రయం. ఇలా ఎన్నో ఉన్నతాశయాలకు, ఉదాత్త భావాలకు ప్రతీక ఆయన. మనిషిని ఉన్నతుడుగా, ఉత్తముడుగా, ఉదాత్తుడుగా సమాజం పరిగణించాలన్నది ఆయన ఆశ, ఆకాంక్ష. ఇలాంటి ఉత్తమాశయాల నిధే 'సామల సదా శివ'. సామల సదా శివ 1928 మే 11న జన్మించారు. తల్లి చిన్నమ్మ, తండ్రి నాగయ్య. ఆదిలాబాద్ జిల్లాలోని 'తెలుగు పల్లె' ఆయన జన్మస్థలం. ఆదిలాబాద్ జిల్లాలో ఓ మూలగా (ప్రస్తుతం దాహెగాం మండలం) ఉందీ తెలుగుపల్లె గ్రామం. ఆనాటి సిర్పూర్ తాలూకా. ఉర్దూ మాధ్యమంగా విద్యాభ్యాసం ప్రారంభించాడు. అనంతరం అసిఫాబాద్, వరంగల్లులో విద్యాభ్యాసం కొనసాగించాడు. వరంగల్లులో ఉన్నప్పుడు తండ్రికి మంచి మిత్రుడైన ఓ ఫారసీ ఉపాధ్యాయుని వద్ద ఆరేళ్ళ పాటు ఫారసీ భాష నేర్చుకున్నాడు. భావి జీవితంలో సదా శివ బహు భాషా కోవిదుడుగా గుర్తింపు పొందటానికి ఆనాటి ఫారసీ భాషాధ్యయనం కారణమైంది. యం.ఎ., బి.ఇడి., డి.లిట్ డిగ్రీలు అందుకున్నారు. 1947లో ఉపాధ్యాయ వృత్తి చేపట్టారు. ఉపాధ్యాయుడిగా, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్సుగా పనిచేసి, 1981లో భద్రాచలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల్ ప్రిన్సిపాలు



గా కొనసాగుతూ పదవీవిరమణ చేశారు. మాతృభాష తెలుగు, ప్రాంతీయ భాష ఉర్దూ, గుర్తింపుకు కారణమైన ఫారసీ భాషలతో పాటు హిందీ, మరాఠీ, ఇంగ్లీషు భాషల్లో కూడా ప్రావీణ్యం సముపార్జించుకున్నారు. ఉపాధ్యాయునిగా కొనసాగే రోజుల్లోనే 'కలం' కదిలించారు. అడవి తల్లి ముద్దుబిడ్డ, గిరిజన వీరుడు కొమరం భీం సమాజంలో అణగారిపోతున్న "గోండు"ల హీన, దీన స్థితిని మార్చటం కోసం సాగిస్తున్న పోరాటం తిలకించారు. కొమరం భీం చరిత్రను రాశారు. కాలగమనంలో అది 5వ తరగతికి పాఠ్యాంశమైంది. అటు తర్వాత సదా శివ రచనే 7వ తరగతికీ పాఠ్యాంశమైంది. 18 గుడిసెల పల్లెలో జన్మించిన వ్యక్తి విద్యార్థులకు తన రచనలు పాఠ్యాంశాలుగా మార్చిన ఘనత, ఘన కీర్తి సదా శివకే దక్కుతుందని ప్రముఖులు ప్రశంసిస్తుంటారు. తొలి దశలో పద్య కావ్యాల రచన వైపు సదాశివ దృష్టి సారించారు. 1952లో ఆయన రాసిన "నిరీక్షణం". సురవరం ప్రతాపరెడ్డి ఆ పుస్తకాన్ని చూసి "మీరు కవులుగా కొనసాగుతారా అని ప్రశ్నించి, వచన రచనలపై దృష్టి సారించండి, అనువాదాలు చేయండి" అని సూచించారు. ఆ సూచనతో సదాశివ దృష్టి అనువాదాల వైపు మళ్ళింది. హైదరాబాదు వాసి అంజాద్ రాసిన "రుబాయి"ని తెనుగీకరించారు. అటు తర్వాత అనేక ఇతర భాషా గ్రంథాలను తెలుగులోకి, తెలుగు గ్రంథాలను ఇతర భాషల్లోకి అనువదించిన సదాశివ బహు భాషా పండితునిగా కీర్తింపబడ్డారు. వచన రచనలు చేస్తూ అనువాదాలు కొనసాగిస్తూ 25 పద్య రచనలు కూడా వెలువరించారు. నవలలు కూడా వీరి కలం నుండి వెలుగు చూశాయి. వారపత్రికలలో కొన్ని సీరియల్సుగా ప్రచురితమ య్యాయి. ఆయన ఉర్దూలో రాసిన 300 వ్యాసాలు, తెలుగులో రాసిన 450 వ్యాసాలు దిన, వార, మాసపత్రికల్లో ప్రచురితమయ్యాయి. కాళోజీ నారాయణరావు, సి. నారాయణ రెడ్డి, పి.వి. నరసింహా రావు లాంటి కవులతో సన్నిహితంగా మెలిగేవారు. ఆయన బాల్యం అసిఫాబాదులో కొనసాగింది. అక్కడ మరాఠీ సంస్కృతి ఎక్కువ. ఆ కారణంగానే చిన్నతనంలోనే హిందుస్థానీ సంగీతం సదాశివకు అబ్బింది. అదే కేవలం అభిరుచిగా మిగిలిపోకుండా దానిలో అభినివేశాన్ని పెంచింది. ఆయన ఉపాధ్యాయ వృత్తి చేపట్టే నాటికే సంగీతంలో పట్టు సాధించారు. ఒకవైపు సాహిత్యం, మరోవైపు సంగీతంలో పట్టు సాధించి, రెంటిలోనూ "నిష్ణాతుల" నిపించుకు న్నారు. రాష్ట్ర సాహిత్య అకాడెమీ (ఉర్దూ విభాగం) సలహాదారుడిగా కూడా సదాశివ సేవలందించారు. కాకతీయ విశ్వవిద్యాలయం సెనేట్ మెంబరుగా కొనసాగారు. సంగీత, సాహిత్యాలకే ఆయన పరిమితం కాకుండా చిత్రలేఖనంలో కూడా ప్రతిభ కనబరచారు. ఆయన వేదిక పైకి వస్తే ప్రేక్షకులు సమ్మోహనులు కావలసిందే. ఏ విషయంపైనైనా అనర్గళంగా ప్రసంగించే శక్తి ఉంది. అందుకే ఆకాశవాణి హైదరాబాదు, విశాఖపట్నం, వరంగల్, కొత్తగూడెం, ఆదిలాబాద్ కేంద్రాల నుంచి అసంఖ్యాకంగా సాహిత్య ప్రసంగాలు చేశారు. ఒకానొక దశలో రాజకీయాల వైపు ఆసక్తి కనబరచారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటును అభిలషించారు.సదాశివ రాసిన "ఉర్దూ సాహిత్య చరిత్ర", "ఉర్దూ కవుల కవితా సామగ్రి", "యాది", "స్వరలయాలు", "సదాశివ కావ్య సుధ" లాంటివి బహుళ ప్రజాదరణ పొందాయి. ఆయన రాసిన "స్వరలయల"కు కేంద్ర సాహిత్య అకాడెమీ పురస్కారం లభించింది. ఆయన అనువాదమయిన 'అంజాద్ రూబాయిల'కు 1964లోనే ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడె మీ పురస్కారం లభించింది. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సదాశివకు డాక్టరేటు ప్రకటించింది. కాకతీయ విశ్వవిద్యాలయం కూడా ఆయనకు డాక్టరేటు ఇచ్చి సత్కరించింది. పలు భాషా సాహిత్యాలలో పరిణితి కనబరచిన సదాశివ సంగీత, చిత్రలేఖనాల్లో కూడా ప్రశంసలందుకున్నారు. కవిగా, రచయితగా, అనువాదకుని గా కీర్తింపబడిన సామల సదాశివ 2012 ఆగస్టు 7వ తేదీన ఆదిలాబాదులోనే కన్నుమూశారు.

– దాసరి ఆళ్వారస్వామి

# అపర భగీరథుడు ఆర్థర్ కాటన్

"నిత్య గోదావరీ స్నాన పుణ్యదోయోమహామతిః, స్మరామ్యాంగ్లేయ దేశీయం కాటనుంతం భగీరథం" ఆంధ్ర ప్రదేశ్‌లోని ఉభయ గోదావరి నదీ తీర వాసులు గోదావరీ స్నానాల సమయంలో సంక ల్పం చేసేప్పుడు పఠించే సాంప్రదాయం ఆచరిస్తారు. అపర భగీరు థుడైన ఆంగ్లేయ ఇంజనీర్ సర్ ఆర్థర్ కాటన్ కారణంగా తాము నిత్యం ఉదయాన్నే గోదావరి స్నానమా చరించే భాగ్యం కలిగిం దన్నది దాని సారాంశం. కేవలం గోదావరి స్నానమాచరించే అవకా శమే కాదు, తమ జీవితాల్లో సమూల మార్పులకు మూలం ఆర్థర్ కాటన్ ఆలోచనే అని గోదావరి తీర వాసులు నేటికీ విశ్వసిస్తారు. అందుకు అనుగుణంగా ఆయనను నిత్యం తమ పూజా మందిరంలో కొలిచేవాళ్ళు, తమ ఇంటి వద్ద, సమీపాలలో కాటన్ మహాశయుని విగ్రహాలు ఏర్పాటు చేసుకుని ఆరాధించేవాళ్ళు చాలామంది కనిపి స్తారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రగతిలో అనేక అంశాలలో గోదావరి, కృష్ణా తీరం ముందు ఉండడంలో కాటన్ శ్రమ ఉందని భావించక తప్పదు. కాటన్ దొర అని గోదావరి ప్రజలు అభిమానంగా పిలుచుకొనే జనరల్ సర్ ఆర్థర్ కాటన్ (మే 15, 1803 – జూలై 24, 1899) బ్రిటిషు సైనికాధికారి, నీటిపారుదల ఇంజనీరు. కాటన్ తన జీవితాన్ని బ్రిటిషు భారత సామ్రాజ్యములో నీటిపారుదల, నావికా యోగ్యమైన కాలువలు కట్టించడానికి జీవితాన్ని ఫణంగా పెట్టిన మేధావి, కార్యశీలి. కాటన్ 15 ఏళ్ల వయసులో ఈస్ట్ ఇండియా కంపెనీ ఇంజనీరింగు సర్వీసుల్లో చేరి శిక్షణ పొందారు. 1819లో రాయల్ ఇంజనీర్స్ దళంలో సెకండ్ లెఫ్టినెంట్‌గా నియ మితుడైన ఆయన విధి నిర్వహణలో భాగంగా 18 ఏళ్ల వయసులో భారత దేశానికి వచ్చి మొదటిసారిగా మద్రాస్‌లో ఉద్యోగిగా పనిచేశారు. అక్కడి నుంచి ఈస్ట్ ఇండియా కంపెనీ తరుపున దక్షిణ భారత చెరువుల శాఖకు ఇంజనీర్‌గా నియమితులయ్యారు. ఆ సమయంలో 1828–29 మధ్య కాలంలో కావేరీ నది వరద సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం కృషి చేశారు.కరువు పీడిత ప్రాంతం గోదావరి డెల్టాగా రూపాంతరం చెందడంలో ధవళేశ్వరం వద్ద నిర్మించిన ఆనకట్ట ప్రధాన పాత్ర పోషించింది. అప్పటి జిల్లా అధికారిగా ఉన్న సర్ హెన్రి మౌంట్ పంపించిన నివేదిక ఆధారంగా ఆనకట్ట నిర్మా



ణం ఆలోచన తెరమీదకు వచ్చింది. ఆర్థర్ కాటన్ అనే ఇంజనీరుకు సదరు ప్రతిపాదన అప్పగించి, సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని బ్రిటీష్ ప్రభుత్వం అప్పగించడంతో ఆయన అందుకు అనువైన ప్రాంతం కోసం సుదీర్ఘ అన్వేషణ చేశారు.అలా 1840లోనే కృష్ణా నదిపై ఆనకట్ట నిర్మాణ సాధ్యాసాధ్యాలపై ఆయన రూపొందించి, ప్రభుత్వానికి సమర్పించిన నివేదికను అప్పటి మద్రాసు గవర్నరు మార్కస్ ట్వేల్ డేల్ ఆమోదించారు. లండన్‌లోని బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ఆమోదానికి పంపించారు. ప్రాజెక్టు రిపోర్టును పరిశీలించిన తర్వాత, 1846 ధవళేశ్వరం వద్ద గోదావరిపై ఆనకట్ట ను కాటన్ ఆధ్యర్యంలో నిర్మించేందుకు లండన్ నుంచి అనుమతి లభించింది. 1847 ఏప్రిల్ నెలలో ఆనకట్ట నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఆనకట్ట నిర్మాణంలో పది వేలమంది కూలీలతో పాటుగా ఐదు వందల మంది వడ్రంగులు, ఐదు వందల మంది కమ్మరులను వినియోగించారు. ధవళేశ్వరం వద్ద గోదావరి సుమారుగా 6 కి.మీ. వెడల్పు ఉంటుం ది. 1847 అగస్టు మూడో వారంలో రైల్వే వ్యాగన్ల ద్వారా ఉక్కు, రాయిని ధవళేశ్వరానికి తరలించారు. దాంతో యంత్ర సామాగ్రితో నిర్మాణపు పనులు ముమ్మర మయ్యాయి. నది ఒడ్డుకు చేర్చిన రాళ్ళు, ఇతర సామగ్రిని పడవల ద్వారా నదిలోని నిర్మాణ ప్రాంతానికి రవాణా చేసేవారు. ఇందుకు 25 టన్నుల భారం మోయగల 18 నావలను వినియోగించారు. కాటన్‌కు కూలీలతో పాటుగా ఇంజనీర్లయిన భారతీయులు కూడా కొందరు తోడుగా ఉన్నారు. వారిలో తొలి నాటి ఇంజనీర్లలో ఒకరైన రాజ్ బహదూర్ వీణం వీరన్న కూడా ఉన్నారు. కాటన్ పర్యవేక్షణలో ఈ ఆనకట్టను వేగంగా పూర్తి చేశారు. తర్వాత 1852 గన్నవరం అక్విడక్టు పనులు కూడా కాటన్ ప్రారంభించారు. ఐదేళ్ల లోనే నిర్మాణం జరగడంతో 1852 నాటికి అందుబాటు లోకి వచ్చింది. ధవళేశ్వరం వద్ద ప్రస్తుతమున్న సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్ కి పూర్వ రూపంగా ఆనకట్ట ఉండేది. అనేక వరదల తాకిడికి ఆనకట్ట దెబ్బ తినడంతో చివరకు 1970వ దశకంలో కొత్తగా బ్యారేజ్ నిర్మాణం చేశారు.20వ శతాబ్దం తొలినాళ్లలోనే ఆయా ప్రాంతాల్లో వెనువెంటనే ఆరు లక్షల ఎకరాల భూమి సాగు కిందికి రావడం తో పాటు, పారిశ్రామి కాభివృద్ధి, విస్తారంగా పంటలు, రవాణా సదుపాయాలు ధవళేశ్వరం ఆనకట్ట ద్వారా గోదావరి జల ప్రవాహం ద్వారా లభించాయి. కృష్ణానదిపై విజయవాడ వద్ద ఆనకట్టకు ప్రోద్భలం కూడా కాటన్ దే. ఆయన బెంగాల్, ఒడిసా, బీహారు, మొదలైన ప్రాంతాల నదులను మానవ ఉపయోగం చేయడానికి ఎన్నో పరిశోధనలు, పరిశీలనలు చేశాడు. తెలుగు వారే కాదు తమిళులు, ఒరియాలు, బెంగాలీలు, ఒరియాలు, బీహారీలు మొత్తం భారతీయులే ఆయనకు ఎంతో రుణ పడి ఉంటారు. తమ పాలిట దుఃఖదాయినిగా ఉన్న గోదావరిని, ప్రాణదాతగా మార్చిన ఆర్థర్ కాటన్.. అపర భగీరథునికి, ప్రాతః స్మర స్మరణ చేయడం తప్ప ఏమిచ్చుకో గలరు.

– రామ కిష్టయ్య సంగన భట్ల..

# స్వార్థమే పరమార్థం.. కుటుంబ వ్యవస్థ అస్తవ్యస్తం

కుటుంబం అనగా ఒకే గృహంలో నివసించే కొంత మంది బంధువుల సమూహం. వీరు సాధారణంగా పుట్టుకతో లేదా వివాహముతో సంబంధమున్నవారు. భారతీయ సంస్కృతికి, సంప్రదాయాలకు, నాగరికత పురోగతికి మూలమైనది ఉమ్మడి కుటుంబ వ్యవస్థ. నాగరికత విస్తరణకు పూర్వమే మన దేశంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఉందని వివిధ గ్రంథాలలో పొందు పరచబడి ఉంది. నాగరిక ప్రపంచంలోనూ మన దేశంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ మూడుపువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లింది. ప్రాచీన కాలం నుండి ఉమ్మడి కుటుంబాలు సిరి సంపదలతో తూల తూగాయనడంలో సందేహం లేదు. ఒక కుటుంబంలో తాత మొదలు వారి పిల్లలు, వారి పిల్లలు ఇలా మూడు నుంచి నాలుగు తరాలు ఉమ్మడి అనే గొడుగు కింద ఒదిగి పోయేవి. ఇంటి లోని పెద్దకు అందరూ గౌరవం ఇవ్వాల్సిందే. ఆయన మాటే వేదవాక్కు. అందరిదీ ఉమ్మడి వ్యవసాయమే. సమష్టి సంపదనే, సమష్టి భోజనాలే ఉండేవి. ఆత్మీయత అనురాగం, ఉట్టి పడేలా చేసేవి. తల్లిదండ్రులు, అత్తమా మలు, అక్క చెల్లెళ్లు, అన్నదమ్ములు, బావా మరదళ్లు, బంధు మిత్రు లు, తాతలు, బామ్మలు, మనవలు, మనవ రాండ్రతో కళకళలాడే ఉమ్మడి కుటుంబాలు సిరి సంపదల నిలయాలు. పిల్లలు చిన్న వయస్సులో ఉన్నపుడు తల్లిదండ్రుల చెంతనే ఉంటారు. వారు పెద్దవారై పెళ్ళిళ్ళు అయిపోతే ఎవరి కుటుంబాలు వారివే. అంటే ఒక కుటుంబం నుంచి మరిన్ని కుటుంబాలు ఉదయిస్తాయి. ఒక కుటుం బం మరెన్ని కుటుంబాలను సృష్టించినప్పటికీ వంశవృక్షపు వేళ్ల మూలాలు మాత్రం మొదటి కుటుంబంను అల్లుకునే ఉంటాయి. అందుకే సంవత్సరంలో ఒక రోజైనా అందరూ కలుసు కోవాలని సరదాగా గడపాలని కోరుకోవడం అత్యంత సహజం. ఆధునిక యుగంలో ఒకే



ఇంట్లో ఉన్నప్పటికీ ఒకరినొకరు పలుకరించుకునే సమయం చిక్కని కుటుంబాలు ఎన్నో. విదేశీ పాలకుల పాలనలో ఉమ్మడి కుటుంబాలుగా చెలామణి అయిన ఎన్నో కుటుంబాలు నవనాగరిక ప్రపంచంలో విచ్ఛిన్న మయ్యాయి. ఆధునికత పెరగడం, నాగరికత పురోభివృద్ధి, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం వెరసి ఉమ్మడి వ్యవస్థ మీదా తీవ్ర ప్రభావాన్ని చూపింది. నవ నాగరిక ప్రపంచంలో రెండు కుటుంబాలు కాదు కదా రెండు మనసులు కూడా కలసి జీవించ లేని పరిస్థితి నెలకొంది.ఆధునిక యుగంలో ఒకే ఇంట్లో ఉన్నప్పటికీ ఒకరినొకరు పలుకరించుకునే సమయం చిక్కని కుటుం బాలు ఎన్నో. కేవలం ఫోన్‌లోనో, మొబైల్‌లోనో యోగ క్షేమాలు కనుక్కునే కుటుంబాలు కూడా లేకపోలేదు. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలకు మనదేశం పుట్టిల్లు. ఇప్పుడు ఆ సంస్కృతి భూతద్దం పెట్టి వెతికినా దొరకదంటే అతిశయోక్తి కాదు. అనేక కుటుంబాలు వ్యక్తిగత కారణాలతో విచ్ఛిన్నం కావడం మనం రోజూ చూస్తూ ఉన్నదే. అయినప్పటికీ మన దేశంలో అనేక కుటుంబాల మధ్య కనిపించే అన్యోన్యతా భావం మరే దేశంలోనూ కనిపించదు. డబ్బు సంపాదన కోసం కనీసం భార్యభర్తలు కూడా ఒక చోట కూర్చుని ఒకరినొకరు పలకరించుకునే సమయం చిక్కడం లేదంటే కుటుంబాలు ఎంతగా విచ్ఛిన్న మయ్యాయో అర్థం చేసు కోవచ్చు. ఉమ్మడి కుటుంబాలలో కలిసి మెలిసి మనగలిగే మనస్తత్వాలు లోపించి పెళ్లయిన మరు నాడే వేరు కాపు రాలు పెట్టుకుని జంటలుగా ఒంటరై పోతున్నారు. దీంతో సలహా లిచ్చే పెద్ద దిక్కులు లేకపోవడం, ఆపదలో ఆదుకునే ఆత్మీయులు దూరం కావడం, కనీసం మనసులోని బాధలను పంచుకునే బంధువులు కరువవ్వడం నేటి సమాజంలో మనకు నిత్యం కనిపించే దృశ్యం. బోగస్ వరకట్న కేసు లు బనాయించడం ద్వారా దేశవ్యాప్తంగా వేల మంది పురుషులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే పురుషులు వివాహం చేసుకోవడానికి వెనుకంజ వేసే పరిస్థితి వస్తుం ది. భార్యాభర్తల మధ్య చోటు చేసుకున్న విభేదాలు న్యాయస్థానం వెలుపలనే పరిష్కరించు కోవడం సముచితంగా ఉంటుందని అనుభవజ్ఞుల భావన. సమాజంలో వివిధ మతపరమైన వివాహ చట్టాలు కుటుంబ వ్యవస్థను గుర్తించాయి. "రక్త సంబంధము, సహచరత్వము, ఒకే నివాసం అంశాల విషయంలో కుటుంబ నైతిక, సామాజిక సూత్రాలు కుటుంబ సమైక్యత, సంఘటితం గురించి ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన సమయమిది. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో సుస్థిర కుటుంబాలకు దోహదం చేయడం, నైపుణ్యాన్నీ, అనుభవాలను, సామాజిక విలువలను పరస్పరం పంచుకుంటూ కుటుంబ సమస్యల విషయంలో సరైన సమాచారాన్ని, సహకారాన్ని అందించడం, కుటుంబాలలో నెలకొన్న విభేదాలను తొలగించి ఆయా కుటుంబాలలో సుఖశాంతులు నెలకొల్పడం వంటి అంశాల పై నేటి తరానికి అవగాహన కల్పించాల్సిన తరుణమిది.

# స్ట్రాంగ్ రూములకు చేరుకున్న ఈ వీ ఎం లు



**బాపట్ల, మే 14 (ఆంధ్రపత్రిక):** సాధారణ ఎన్నికలు-2024 పోలింగ్ ముగియడంతో ఈవీఎం యంత్రాలను అధికారులు స్ట్రాంగ్ రూములకు తరలించారు. బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలోని రిసెప్షన్ సెంటర్ కు ఈవీఎం యంత్రాలు సోమవారం రాత్రికి వచ్చాయి.

పోలీస్ బందోబస్తు మధ్య ఎన్నికల సాధారణ పరిశీలకులు పరిమళ సింగ్, ఎన్నికల సాధారణ పరిశీలకులు ఖాజాన్ సింగ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, పోటీలో ఉన్న అభ్యర్థుల సమక్షంలో వాటిని పరిశీలించి స్ట్రాంగ్ రూములో భద్రపరిచిన అనంతరం మంగళవారం వాటికి సీల్ వేశారు. ఓట్ల లెక్కింపు వరకు పటిష్ట భద్రత కల్పిస్తామని జిల్లా ఎన్నికల అధికారి రంజిత్ బాషా తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఆరు నియోజకవర్గాల ఆర్వోలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జయహో యువ ఓటర్లకు

## ఆంధ్రప్రదేశ్ ఓటర్లకు జేజేలు




**బాపట్ల, మే 14 (ఆంధ్రపత్రిక):** ఎన్నికల్లో మొట్టమొదటిసారిగా పాల్గొని ఓట్లు వేసిన యువతరానికి జనవిజ్ఞాన వేదిక సాంస్కృతిక విభాగం, ఊరురా జనవిజ్ఞానం రాష్ట్ర అధ్యక్షులు కోట వెంకటేశ్వర రెడ్డి అభినందనలు తెలియజేశారు. జన విజ్ఞాన వేదిక యువజన కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం బాపట్ల మండలం బేతపూడిలో జరిగిన అవగాహన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం కోట వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ భారతదేశం భవిష్యత్తు యువతరం, విద్యార్థులపై ఉందన్నారు. ప్రస్తుత ఎన్నికల అనుభవాలతో ఉన్నత భారత్ ఉత్తమ ఆంధ్ర ప్రదేశ్ పునర్నిర్మాణం కావాలన్నారు. అందుకు6 యువతరం, విద్యార్థుల్లో రాజ్యాంగ మౌలిక లక్షణాలతో , సామాజిక శాస్త్రా లు అవగాహన పెరగాలని వెంకటేశ్వరరెడ్డి కోరారు. ఈవీఎంలో దాచి పెట్టబడి ఉన్న భారతదేశం, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు. ఓట్ల పండగ అయిపోగానే అంతా అయిపోలేదు గత పది సంవత్సరాలు గా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ఆగిపోయింది విభజన హామీలు అమలు కావాలని ఆయన కోరారు. ఈ అవగాహన సమావేశంలో సాయి కృష్ణారెడ్డి, శివమణి, వేణు, లోకేష్ ,నాయుడు రవి , శంకర్ , శ్రీనివాస రెడ్డి, పాల్గొన్నారు.

# సగర వంశ మూల పురుషుడు శ్రీ భగీరథ మహర్షి ఆశీస్సులతో రాష్ట్రంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

## తెదేపా సగర సాధికార జిల్లా అధ్యక్షులు తాడిశెట్టి వీరాస్వామి



**పెనమలూరు, మే 14 (ఆంధ్రపత్రిక):** సగర వంశ మూల పురుషుడు శ్రీ భగీరథ మహర్షి ఆశీస్సులతో రాష్ట్రంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి. తెదేపా సగర సాధికార జిల్లా అధ్యక్షులు తాడిశెట్టి వీరాస్వామి ఈరోజు వైశాఖ శుద్ధ సప్తమి నాడు సగర వంశ మూల పురుషుడు శ్రీశ్రీశ్రీ భగీరథ మహర్షి జయంతి సందర్భముగా యలమలకుదురులో పెనమలూరు నియోజకవర్గం బీసీ విభాగం శొంఠి శివరామ ప్రసాద్ తెదేపా నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భగీరథ జయంతి కార్యక్రమాల్లో పాల్గొన్న తాడిశెట్టి వీరాస్వామిజంపన వీర శ్రీనివాస్ ఈ సందర్భ ంగా మాట్లాడుతూ సమస్త జీవకోటికి ప్రాణాధారమై నటువంటి నీటిని - ఆకాశ గంగను తన ఘోర తపస్సుతో దివి నుంచి భూమికి తీసుకువచ్చిన మహానుభావుడు భగీరథ మహర్షి అని, మనం ఏ కార్యం తలపెట్టినా భగీరథుని దీక్ష వలె పట్టుదలతో సాదించాలని ఇప్పటికి కూడా అంటూ ఉంటామని,రాష్ట్ర ప్రజల ందరికీ భగీరథ జయంతి శుభాకాంక్షలు అని అన్నారు.

ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా గౌడ సాధికార కమిటీ అధ్యక్షులు శొంఠి శివరామ ప్రసాద్ గౌడ్ దుర్గా ప్రసాద్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి సయ్యద్ అజిమతుల్లా, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రాజుల పాటి ఫణి, సాంబయ్య, చైతన్య, నాని, దండూరి శ్రీను, గండికోట శ్రీనివాస్ తాడిశెట్టి ప్రసాద్ ఆరేపల్లి దాసు బుక్య రాజా వాటపల్లి లీలా ప్రసాద్ రామాను యువరాజు కటారి తిరుపతి రావు,వేము,అశోక్, శ్రీను, జోజి, రాజా, కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లప్పుడు కార్యకర్తలకు అండగా ఉంటా.

**-టిడిపి నాయకులు కార్యకర్తలపై వైసీపీ మూకల దాడి బాధాకరం- చిల్లకూరు లో జరిగిన ఘటన బాధాకరం-**

**ఎస్సై అంజిరెడ్డి పై చర్యలు తీసుకోవాలి: గూడూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పాశిం సునీల్ కుమార్.**



**గూడూరు,మే 14( ఆంధ్రపత్రిక ):** కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాను అని గూడూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిల్లకూరు లో ఎలక్షన్ లో జరిగిన ఘటన కలిచి వేసిందన్నారు.

ఎస్. ఐ అంజి రెడ్డి చేత మా నాయకులు పై దాడి చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. మా నాయకులు వేటాడేస్తావా, అని బెదిరించడం ఎంతవరకు సమంజసం, ఇలాంటివన్నీ దాటుకుని ఈ స్థాయికి వచ్చాను అన్నారు. వైసిపి అల్లరి మూకలు ఇటు వంటి చర్యలు మాను కోవాలని హితవు పలికారు. గూడూరు నియోజకవర్గంలో ఎప్పుడూ లేని సంస్కృతిని వైసిపి నాయకులు తీసు కురావడం బాధా కరమ న్నారు. ప్రశాంతతకు మారు పేరైన గూడూరు నియోజక వర్గాన్ని అల్లకల్లోలం చేయ డం ఎంతవరకు ధర్మం అని ప్రశ్నించారు.

రాజకీయాలకుందాగా చేయాలి తప్ప ఇలా దాడులు చేయడం, భయభ్రాంతులకు గురి చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ఎలక్షన్ కమిషన్ ఎస్. ఐ అంజిరెడ్డి పై చర్యలు తీసుకోవాలని కోరారు.

జూన్ 4న కచ్చితంగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని గూడూరులో తన విజయం తథ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు పార్లమెంట్ ఈవియంల స్ట్రాంగ్ రూములకు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సీల్



**గుంటూరు : మే 14( ఆంధ్రపత్రిక ):** మంగళవారం కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారిఎం.వేణుగోపాల్ రెడ్డి , మంగళ గిరి, పొన్నూరు, తెనాలి అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల పరిశీలకులు నీరజ్ కుమార్, తాడికొండ, ప్రత్తిపాడు, గుంటూరు పశ్చిమ , గుంటూరు తూర్పు అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల పరిశీలకులు కార్తీక, మంగళగిరి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మరియు సంయుక్త కలెక్టర్ జి. రాజకుమారి, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్ గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కీర్త చేకూరి , ఆర్ డి ఓ పి. శ్రీఖర్ , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు , లక్ష్మీ కుమారి , జియంసి అదనపు కమిషనర్ కె. రాజ్యలక్ష్మీ లతో కలసి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆచార్య నాగార్జున యూనివర్శిటిలో గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గం మరియు ఏడు శాసన సభ నియోజకవర్గాలకు సంబంధించిన ఈవియం లు వుంచిన స్ట్రాంగ్ రూములకు సీల్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్నికల మ్యాన్ పవర్ నోడల్ అధికారి శైలజ, ఐటీ నోడల్ అధికారి రఘు, గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ ఏఈఆర్వో బీమారావు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## 16న చీరాలలో తెల్ల కార్డుదారులకు

# ఉచిత వైద్య శిబిరం



**చీరాల మే 14 (ఆంధ్రపత్రిక) :** ముక్కు దూలం వంకరతో బాధపడుతున్నారా ? ముక్కు లో కండ పెరిగినదా ?సైనస్ సమస్యతో ఇబ్బ ంది పడుతు న్నారా? చెవిలో చీము ,రక్తం కారుతూ ఉన్నదా? థైరా యిడ్ సమస్యతో ఇబ్బం ది పడుతున్నారా? గొం తులో ట్రాన్సల్స్ సమస్య తో బాధపడేవారు శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ వారి ఉచిత ఈ ఎన్ టీ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకో వాలనిశ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్,ఎండి డాక్టర్ తాడివలస దేవరాజు అన్నారు. ఈ విషయమై మంగళవారం ఆయన ఒక ప్రకటనలో ఉచిత వైద్య శిబిరం వివరాలు వెల్లడించారు.ట్రాన్సిల్స్, చెవిలో కర్ణభేరికి రంధ్రం ఉన్నవారికి థైరాయిడ్ సర్జరీలు తెల్ల కార్డు ద్వారా ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు.

16 మే గురువారం శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ నందు, ఉదయం 1 గంటల నుండి మధ్యా హ్నం 4 గంట ల వరకు ప్రముఖ ఈ ఎన్ టీ స్పెషలిస్ట్ డాక్టర్ స్రవంతి ఆధ్వ ర్యంలో ఉచిత కన్సల్టేషన్ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎమర్జెన్సీ కేసు 24 గంటలు చూస్తామని చెప్పారు.శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ నందు తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి ఎముకల ఆపరేష న్లు, కడుపుకు సంబ ంధించిన ఆపరేష న్లు, చెవి ముక్కు గొంతు ఆపరేషన్లు, కిడ్నీ మూత్ర సంబంధిత ఆపరేషన్లు, డయాలసిస్ వైద్య సేవలు ఉచితంగా అందించడును అని వివరించారు.మరిన్ని వివరాలకు 9000 808 198,789 789 0737 సంప్రదించాలని కోరారు.

# నేడు పొన్నూరులో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పొన్నూరు మే 14 (ఆంధ్రపత్రిక) :** నేడు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏ డీ ఈ ఎం.శ్రీనివాసరావు , ఏ ఈ వెంకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. 11 కే వి విద్యుత్ లైన్ లు మరమ్మత్తుల నేపథ్యంలో సరఫరా ఉండదని చెప్పారు.కావున పట్టణ,గ్రామీణ ప్రాంతంలోని విద్యుత్ వినియోగదారు లు సహకరించాలని కోరారు.

## వైసీపీకి మెజారిటీ వచ్చే గ్రామాల్లోనే

# టీడీపీ దౌర్జన్యాలు

**ఎన్నికల్లో ఘర్షణల కోసమే బీజేపీతో పొత్తు.**

**పెదకూరపాడు ఎమ్మెల్యే అభ్యర్థి నంబూరు శంకరరావు.**



**గుంటూరు: మే 14( ఆంధ్రపత్రిక ) :**నా కోసం ఎన్నికల్లో కష్టపడిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు పెదకూరపాడులో కొత్త అభ్యర్థి దాడులు జరిపే కొత్త సంస్కృతి తెచ్చారు. టీడీపీ గూండాల దాడుల్లో గాయపడ్డ కార్యకర్తలకు పరామర్శ సంక్షేమ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలిచారు. వైసీపీ గెలుస్తుందనే అక్కసుతోనే టీడీపీ దాడులు వైఎస్సార్సీపీకి మెజారిటీ వచ్చే గ్రామాల్లోనే టీడీపీ ప్రీ ప్లాన్డ్ ఘర్షణలు అచ్చంపేట, కొత్తపల్లి, వేల్పూరు, దొడ్లేరు, కంభంపాడు, హుస్సేన్ నగరం, ఎర్రబాలెం, చింతపల్లి గ్రామాల్లో ఎస్సీలపై దాడులు చేశారు. కంభంపాడులో సర్పంచ్ పై హత్యాయత్నం చేశారు. కొన్ని గ్రామాల్లో ఎస్సీలను నీళ్లు కూడా పట్టుకోనివ్వడం లేదు దొడ్లేరులో వైసీపీ నాయకులను రోడ్లపై పడేసి కొట్టారు. పోలింగ్ బూత్ వద్ద పోలీస్ వ్యవస్థ సరిగా పనిచేయలేదు కేవలం హోంగార్డులతో భద్రత కల్పించారు. ఎన్నికల్లో దౌర్జన్య కాండ చేసేందుకే బీజేపీతో పొత్తు అయినా ప్రజలు ఎదురు నిలిచారు. అందుకే ఎన్నడూ లేని విధంగా 89 శాతం పోలింగ్ జరిగింది. దాడులపై ఆధారాలతో పోలీసులకు, ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తాం ఎన్నికలు ప్రశాంతంగా జరపడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైంది పోలీసుల వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. టీడీపీ ఎన్ని కుట్రలు చేసినా పెదకూరపాడులో వైసీపీ జెండా ఎగరడం ఖాయం ప్రజల మద్దతు సీఎం జగన్ కే.. అందుకే ఓటింగ్ శాతం పెరిగింది ఓటుహక్కు వినియోగించుకున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు నా కోసం ఎన్నికల్లో కష్టపడిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన సార్వత్రిక ఎన్నికలు

**పోలీస్ మాజీ ఆర్మీ, ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులను అభినందించిన ఎస్పీ**



**బాపట్ల, మే 14 (ఆంధ్రపత్రిక):** బాపట్ల జిల్లాలో చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగా సార్వత్రిక ఎన్నికలు పోలింగ్ ముగిసిందని జిల్లా ఎస్పి వకుల్ జిందాల్ అన్నారు.మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈవీఎం బాక్స్ లు ఎన్నికల సామగ్రిని, పోలింగ్ కేంద్రంలో ఎన్నికల విధులు నిర్వహించిన అధికారులను సాయుధ బలగాల ఎస్కార్ట్ తో బి.ఇ.సి కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్ కు చేర్చడం జరిగిందని తెలిపారు.పోలీస్ అధికారులు, సిబ్బంది, మాజీ ఆర్మీ ఉద్యోగులు, ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్, కేంద్ర సాయుధ బలగాలు, తమిళనాడు పోలీసులు సమయస్ఫూర్తిగా వ్యవ హరిస్తూ నిష్పక్షపాతంగా, నిబద్ధతతో విధులు నిర్వహించడం వలన జిల్లాలో ఎన్నికల పోలింగ్ ప్రశాం తంగా ముగిసిందన్నారు. అవాంఛనీయ ఘటనలు చోటు చోటుచేసుకున్న ప్రదేశాలకు 5 నిమిషాల వ్యవధిలో పోలీస్ బలగాలు చేరుకుని శాంతిభద్రతలను పరిరక్షించడం జరిగిందన్నారు. పోలీస్ సిబ్బంది వేగంగా స్పందించడానికి, సమర్థవంతంగా శాంతి భద్రతలను పరిరక్షించడానికి “సమర్థ” మొబైల్ యాప్ ఎంతగానో దోహదపడి ందన్నారు. జిల్లాలో కొన్ని ప్రదేశాలలో వివాదాలు, ఘర్షణలు చోటుచేసుకున్నాయని, ఆ ప్రదేశాలలో పికెట్స్ ఏర్పాటు చెయ్యడం చెయ్యడం జరిగిందన్నారు. గొడవలకు కారణమైన వారిపై, ఘర్షణలో పాల్గొన్న వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. సమర్థవ ంతంగా ఎన్నికల విధులు నిర్వహించిన ప్రతి ఒక్కరికి జిల్లా ఎస్పీ అభినందనలు తెలిపారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు గ్రామాలు పట్టణాల్లో ఉపందుకున్న బెట్టింగ్ జోరు

**కొరిశపాడు,మే 14 (ఆంధ్రపత్రిక):** దేశావ్యాప్తంగా జరుగుతున్న 2024సాధారణ ఎన్నికలలో భాగంగా ఆంధ్రప్రదేశ్ లో పార్లమెంట్ ఎన్నికలతో పాటు శాసనసభ ఎన్నికలు ఈనెల పదమూడవ తేదీతో ముగిశాయి.జూన్ నాల్గవ తేది లెక్కింపు ఉంటుందని ఎన్నికల కమిషన్ ఇదివరకే ప్రకటించి ంది.అప్పటివరకు సమయం దాదాపు ఇరవైరోజులు ఉన్నది. అప్పటివరకు ఓటర్లు నాయకులు వేచిఉండలేక గ్రామాలలో పట్టణాల్లో ఏనాయకుడు గెలుస్తాడు ఏపార్టీఅధికారం లోకి వస్తుందో తెలియక అప్పటివరకు వేసిఉండలేక ప్రధానపార్టీలు నాయకులు మేముగెలుస్తామంటే మేముగెలుస్తాము అని మానాయకుడికి ఇన్ని వేలకు పైగా మెజారిటీవస్తుంది మా పార్టీకి ఇన్ని సీట్లు వస్తాయిఅని జోరుగా పందేలు(బెట్టింగ్ లు) కాసుకుంటున్నారు. ఎగ్జిట్ పోల్స్ కూడా జూన్ రెండవ తేదివరకు ప్రకటించకూడదు అని ఎన్నికల కమిషన్ ముందుగానే ఉత్తర్యులు జారీచేసి ఉన్నది. రాష్టములో వందలకొలది యూట్యూబ్ ఛానల్ లు చిన్న,పెద్ద పత్రికలు వారపత్రికలు జ్యోతిస్యులు,తెలంగాణ ఎన్నికలలో మేము చెప్పినట్టు జరిగినది అనిచెప్పే ప్రచార మాధ్యమాలు కొకొల్లలుగా పుట్టగొడుగుల్లాగా ఊకదంపుడు సందేశాలు చెబుతున్నాయి . నాయకులు ఓటర్లు ఈ ప్రచార మాధ్యమాల మాటలు నమ్మి వేలల్లో లక్షలలో, కొంతమంది అయితే ఎకరాలు ఎకరాలు పందెం(బెట్టింగ్) కాసుకుంటున్నారు. ఓటింగ్ అయినా తరువాత ఎన్నికలలో పోటీచేసిన నాయకులు అందరు ఎలాంటి కక్షలు, కార్పణ్యాలు లేకుండా కలిసి మెలిసి బాగానేఉంటారు. ఎన్నికలలో నగదు పంపిణీకూడా ఇరుపార్టీల నాయకులు మాట్లాడుకుని ఒప్పందం ప్రకారం సమానంగా ఓటర్లకు పంచారని నాయకులు,ఓటర్లు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. కానీ ఓటర్లుమాత్రం ఎన్నికలు అయిపోయిన తరువాత నాయకులుకోసం గ్రామంలో తాగదాలు, గొడవలు పెట్టుకుని సంవత్సరాల తరబడి పలకరింపులు లేకుండా ఉంటారు. ఎవరు గెలిచినా గ్రామంలో ఒకరో, ఇద్దరునాయకులు చెప్పినట్టుగానే గెలిచిన ప్రజా ప్రతినిధులు ఆ నాయకుల మాటకే విలువ ఇస్తారు. ఏ చిన్న పని కోసం ప్రజాప్రతినిధులు వద్దకుపోయిన ఆ గ్రామనాయకులు చెపితేనే చేస్తాముఅంటారు ఆ నాయకులు చెప్పినట్లు గా ఓటు వేసి ఉంటే ఆ పని చేసిపెడతారు లేకుంటే మా పార్టీకి ఓట్లువేసావా అని ముఖం మీదనే అడుగుతారు. ఓడిపోయిన పార్టీవారు మాత్రం మరల వారువేసిన పార్టీ గెలిచేవరకు ఎదురు చూడవలసిందే ఏచిన్న ఉద్యోగం అయినా కాంటాక్ట్ జాబ్ అయినా గెలిచిన పార్టీకి ఓటు వేసినవారికే ప్రాధాన్యత ఇస్తారు. ఎన్నికలలో గొడవలుపడిన ఓటరు మాత్రం ఒంటరిగా మిగిలిపోతారు.ప్రచార మాధ్యమాలు చూసి బెట్టింగ్ లు వేసేవారు మాత్రం ఆర్థికంగా కుంగిపోయి తీవ్రంగా నష్ట పోతారు. గత ఎన్నికలలో చాలా మంది ఎకరాలు ఎకరాలు పొలాలు, డబ్బులు నష్టపోయి నేటికీ కోలుకోలేక ఉన్నారు.జూన్ నాల్గవతేది వరకు ఓటర్లు, నాయకులు ఎదురు చూడవలసిందే

# విజయం కాంక్షిస్తూ మహా రుద్ర హోమం, రుద్రాభిషేకం

**నూజివీడు ,మే 14 (ఆంధ్రపత్రిక):** నూజివీడులోని శ్రీ ధర్మ అప్పారావు కళాశాల సమీపంలో ఉన్న కోటలోని శివాలయంలో ఎన్డీఏ అభ్యర్థిగా పోటీ చేసిన కొలుసు పార్థసారథి దంపతులు మహా రుద్ర హోమం, రుద్రాభిషేకం నిర్వహించారు. ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలను చేశారు. రాష్ట్రంలో జరిగిన సాధారణ ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని, ఎన్డీఏ బలపరిచిన ఉమ్మడి అభ్యర్థుల విజయం కోరుతూ రుద్ర హోమం, రుద్రాభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు.

# నూజివీడులో భారీ ఓటింగ్.. 87.37 శాతం ఓటింగ్

**నూజివీడు ,మే 14 (ఆంధ్రపత్రిక):** నూజివీడు నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా ఓటర్ల జాతర కనిపించింది. సోమవారం రాత్రి వరకు పోలింగ్ కొనసాగుతూనే ఉన్నది. నియోజకవర్గంలో 87.37 శాతం భారీ ఓటింగ్ కొనసాగింది. ఇంతటి భారీ ఓటింగ్ ఎవరికి లాభం చేకూరుస్తుందో జూన్ 4 వరకు వేచి చూడాల్సింది.

ఆంధ్రపత్రిక

జిల్లాలకు విలేఖరులు కావలెను

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం - 1914

ఉమ్మడిజిల్లాలోని నియోజకవర్గాలకు మరియు మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.

మచిలీపట్నం, గుడివాడ, మోపిదేవి, విజయవాడ ఈస్ట్, గన్నవరం, నందిగామ, పెనుగంచిప్రోలు, వత్సవాయి, కంచికచర్ల, అవనిగడ్డ, చల్లపల్లి, నాగాయలంక, తిరువూరు, చాట్రాయి,

ఆసక్తి గలవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
9849998069, 8639287624

## కేంద్రబలగాల రక్షణలో
# స్ట్రాంగ్ రూములో ఈవీఎంలు





**కోరుకొండ,మే 14 (ఆంధ్రపత్రిక) :**జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు ఓటింగు ప్రక్రియ పూర్తి చేసినట్లు ఆయా ఇవిఎమ్‌లని రాజమండ్రీ పార్లమెంటు, అనపర్తి అసెంబ్లి నియోజక వర్గ ఎన్నికల సాధారణ పరిశీలకులు కె. బాల సుబ్రహ్మణ్యం సమక్షంలో స్క్రూటిని అనంతరం కేంద్ర బలగాలు రక్షణలో స్ట్రాంగ్ రూంలో భద్ర పరచినట్టు జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డా కె. మాధవీలత తెలియ చేశారు. మంగళవారం ఉదయం స్థానిక నన్నయ్య యూనివర్సిటీలో ఈస్టన్ బ్లాక్ 2వ అంతస్తులో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ లో ఈ వి ఎమ్ యూనిట్స్ భద్రపరిచి గదులకు సీల్ వెయ్యడం జరిగింది. ఈసందర్భంగా మే 13 సోమవారం రోజున పోలైన ఓట్లను అనుసరించి ఈవిఎమ్ లలో పోలైన ఓట్లు ఫారం 17 ఎ రిజిస్టర్, పి వో డైరీ 17 సి అనుసరించి స్క్రూ టిని ప్రక్రియ నిర్వహించారు. ఈమేరకు రికార్డుల నిర్వహణ, ఈ వి ఎమ్ యూనిట్స్ లో పోలైన ఓట్ల సంఖ్య రాజకీయ పార్టీల, అభ్యర్థుల సమక్షంలో స్క్రూటిని నిర్వహించగా టాలీ అవడం పట్ల పరిశీలకులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈప్రక్రియలో రాజానగరం నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి ఏ. చైత్ర వర్షిణి , రాజమండ్రి పార్లమెంటు, అసెంబ్లి నియోజక వర్గాలలో పోటి చేసిన అభ్యర్థులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. సంబంధిత నియోజకవర్గాల పార్లమెంటు , అసెంబ్లి నియోజక వర్గాల సమక్షంలోనే సీల్ వెయ్యడం జరిగింది.

**ఓటింగ్ వివరాలు :** రాజానగరం నియోజకవర్గం మొత్తం ఓటర్లు 216491 , ఇవిఎమ్ ద్వారా పోలైన ఓట్లు 1,86,533, పోస్టల్ బ్యాలెట్ ద్వారా 1376, ఇతర జిల్లాల్లో 156 వెరసి 1531 గా తెలియజేశారు. తూర్పుగోదావరి జిల్లాలో ఉన్న ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో రాజానగరం నియోజకవర్గ అత్యధికంగా 87.53 శాతం ఓట్లు పోలయ్యాయి.

## పాలీసెట్ ఫలితాల్లో
# తిరుమల విద్యార్థుల ప్రతిభ



**రాజమహేంద్రవరం, మే 14(ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో తిరుమల విద్యాసంస్థల విద్యార్థులు అత్యంత ప్రతిభ ప్రదర్శించారు. రాజమహేంద్రవరంలోని తమ తిరుమల విద్యార్థులు 120 మార్కులకు 120 మార్కులు సాధించారు. యశ్వంత్ సాయి, సీహెచ్ ఎస్వీఎస్వీఎస్ వర్షిణి 120 మార్కులకు గాను 119 మార్కులతో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధిం చారని జి.ప్రభవ తేజ, డి.తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్నా తిరుమలరావు మాట్లాడుతూ శ్రీవేద్ స్టేట్ 7వ ర్యాంకు సాధించిందని తెలిపారు. తెలియజేసారు. చిట్టూరి త్రివేణి, ఏడుపుగంటి వంశీ ధర్, పాటిలం వెంకట నాగ సూర్య ధావన్ స్టేట్ 14వ ర్యాంక్, గన్నానిడి వాత్సల్య స్టేట్ 21వ ర్యాంక్, మొకరాల కృష్ణ శ్రవణ సాకేత్, మంగు సాయి కిరణ్ సుబ్రమణ్య స్టేట్ 24వ ర్యాంక్, యడ్లూరి కృష్ణ చైతన్య స్టేట్ 40వ ర్యాంక్, యడ్లూరి కృష్ణ చైతన్య రాష్ట్రానికి 40వ ర్యాంక్, చిట్టవ సూరయ్యద్ ర్యాంక్ ముఖ్వ సూరయ్యద్, ముఖ్వ సూరయ్యద్, ముఖ్వ సూరయ్యద్, ముఖ్వ సూరయ్యద్, శ్రీ వెంకట గణేష్ మరియు తొండ ప్రీతిక శరణ్య స్టేట్‌లో 42వ ర్యాంక్ సాధించారు. టాప్ 20లో 7 ర్యాంకులు, టాప్ 50లో 15 ర్యాంకులు, టాప్ 100లో 24 ర్యాంకులు సాధించి అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు తెలిపారు. తిరుమల విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ జి, సతీష్ బాబు, ప్రిన్సిపాల్ వి.శ్రీహరి అభినందించారు.

# డోన్‌లో విజయం మాదే




**డోన్, మే 14 (ఆంధ్రపత్రిక) :** అసెంబ్లీ ఎన్నికల్లో డోన్ కోటపై తెలుగుదేశం జెండా ఎగరడం ఖాయమని, మంత్రి బుగ్గన ఇంటికి పోవడం ఖరారు అయిందని కేంద్ర మాజీ మంత్రి, టిడిపి అభ్యర్థి కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి ధీమాను వ్యక్తం చేశారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు బారులు తీరి రికార్డు స్థాయిలో ఓటు హక్కును వినియోగించుకోవడం హర్షించదగ్గ పరిణామం అన్నారు. టిడిపి, బిజెపి, జనసేన నాయకులు కార్యకర్తల కృషితో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని కోట్ల స్పష్టం చేశారు. ఐదేళ్ల జగన్ పాలనలో ప్రజలు విసిగిపోయారని, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తో రైతుల వ్యతిరేకత, టిడిపి మేనిఫెస్టో వల్ల ప్రయోజనాల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లామని తెలిపారు. డోన్ లో విజయంతో పాటు రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని ధీమాను వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో డోన్ లో డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి తో పాటు పోలీసులంతా ఏకపక్షంగా మంత్రికి అండగా నిలిచారని ఆరోపించారు. ప్యాపిలిలో మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజనారాయణమూర్తి పై జగదీశ్వర్ రెడ్డి అనే ఎస్సై దౌర్జన్యానికి పాల్పడడం, ఇండిపెండెంట్ అభ్యర్థి పి ఎన్ బాబుపై మంత్రి బుగ్గన తో పాటు అనుచరులు దాడి చేయడం సిగ్గుచేటు అన్నారు. ఇదేనా మీ సంస్కృతి అని, అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి మీరిచ్చే గౌరవం ఇదే నా అని ప్రశ్నించారు. ఓటమి భయంతోనే మంత్రి దాడులకు పాల్పడ్డారని కోట్ల ఆరోపించారు. ఇండిపెండెంట్ అభ్యర్థి బాబుపై జరిగిన దాడికి మంత్రి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఫ్యాక్షనిస్టులు, దౌర్జన్య పరులని తమపై దుష్ప్రచారం చేసిన మంత్రి చేసిందేమిటిని ప్రశ్నించారు. పి ఎన్ బాబుపై దాడికి మంత్రి బుగ్గన పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేశారని ఎఫ్ ఐ ఆర్ వివరాలను వెల్లడించారు. అధికారంలోకి రాగానే డోన్ లో మట్కా, గంజాయి లేకుండా చేస్తానని, బుగ్గన అనుచరుల అక్రమ ఆస్తులపై విచారణ జరిపిస్తానని కోట్ల స్పష్టం చేశారు. టిడిపి మేనిఫెస్టోకు మహిళా ఓటర్లు ఆకర్షితులయ్యారని, వర్షాన్ని సైతం లెక్క చేయక బేతంచర్ల లో మహిళలు తమ ఓటు హక్కు వినియోగించుకోవడం మంత్రిని, సీఎం జగన్ ని ఇంటికి పంపడం ఖాయం అయిపోయిందని తెలిపారు. ఎవరెన్ని కుట్రలు కుతంత్రాలు పన్నిన డోన్ ప్రజలు తమను ఆశీర్వదించారని, విజయం సాధించడం ఖాయమని కోట్ల ధీమాను వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో దేశం నాయకులు మాజీ సర్పంచ్ టి కేశవయ్య గౌడ్, మాజీ ఎంపీపీ టి ఇ శేష పని గౌడ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు కోట్రికే పని రాజ్, వలసల రామకృష్ణ, డోన్ మున్సిపల్ మాజీ చైర్మన్ టి ఇ కేశన్న గౌడ్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చంద్ర పల్లె వెంకటరమణ ఆచారి, ఓబులాపురం శేషి రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు వెంకట నాయన పల్లె శీను, పట్టణ కార్యదర్శి డిష్ రఫీ, టిడిపి నంద్యాల పార్లమెంటు బీసీ సెల్ అధ్యక్షులు ప్రజా వైద్యశాల మల్లికార్జున, చిన్న పూజర్ల లింగారెడ్డి, పెద్ద పూజర్ల ప్రసాద్ రెడ్డి, విజయ బట్టు, ముస్లిం మైనార్టీ నాయకులు అన్వర్ భాష, టిడిపి నాయకులు తిమ్మయ్య యాదవ్, దేవరబండ నారాయణ, రంజిత్, మర్రి మను తదితరులు పాల్గొన్నారు.

## సీఎంగా జగన్మోహన్ రెడ్డి
# విశాఖలో ప్రమాణ స్వీకారం

### మంత్రి బొత్స సత్యనారాయణ



**విశాఖపట్నం, మే 14 (ఆంధ్రపత్రిక):** వచ్చే నెలలో సీఎంగా జగన్మోహన్ రెడ్డి విశాఖలో ప్రమాణ స్వీకారం చేయనున్నారని, రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. విశాఖ బీచ్ రోడ్ లోని లాసన్స్ బే లోని వైసీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని, రాష్ట్రం అంతా వైసిపి ఫ్యాన్ గాలి వీచింది అని మంత్రి బొత్స సత్యనారాయణ జోస్యం చెప్పారు. జగన్ సంక్షేమం అభివృద్ధి చేసినందుకే ప్రజలు పట్టం కట్టబోతున్నారన్నారు.

మహిళలు 74 శాతం మంది పలు పథకాల్లో లబ్ధి పొందారని, అందుకే వైసిపి కి పెద్ద ఎత్తున ఓట్లు వేశారన్నారు. తెలుగుదేశం పార్టీ నేతలు అబద్ధాలు చెప్పి మోసపూరితంగా పథకాలు నిలిపివేయించారన్నారు. ప్రజా జీవితంలో నిజాయితీ ముఖ్యమని వైసిపి గెలుపు ఖాయం అన్నారు. కూటమి సామదాన దండోపాయాలు పనిన పాచిక పారలేదు అన్నారు. చివరకు టీడీపీ తాను వైసిపికి రాజీనామా చేస్తున్నట్టు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేశారని పేర్కొన్నారు. జగన్ చేసేదే చెప్పారు.. రైతులు పేదలు సంక్షేమం కోసమే సీఎం జగన్ పని చేశారు.. మంచి చేశానని నమ్మితేనే ఓటు వేయండని చెప్పిన ఏకైక సీఎం జగన్ అన్నారు. టీడీపీ హయాంలో జన్మ భూమి కమిటీ అవినీతి నిర్మూలనకు సచివాలయం వ్యవస్థ తీసుకు వచ్చారు. దేశానికే వాలంటీర్ వ్యవస్థ దిక్సూచి అన్నారు. రానున్న రోజుల్లో కూటమి ఎంత రెచ్చగొట్టినా సంయమనం పాటించాలని సూచించారు.

**ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మి:** గత 35 రోజులుగా ఎన్నికల ప్రచారం చేశాం ఎన్నికల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం చైతన్యానికి చిహ్నం అని విశాఖ వైసీపీ ఎంపీ అభ్యర్థి ఝాన్సీ పేర్కొన్నారు. ఇది శుభ పరిణామం సిఎం జగన్ విజయం ఖాయం వైసిపి మేనిఫెస్టో హామీల అమలుకి వైసిపి కట్టు బడి ఉందన్నారు.

**-వైసిపి విశాఖ అధ్యక్షుడు కోలా గురువులు:** సిఎం జగన్ నాయకత్వంలో పథకాలు అమలు చూసిన ప్రజలు మళ్ళీ జగన్ నే కోరుకుంటున్నారని కోలా గురువులు అన్నారు. ఎన్నికల్లో ప్రజలు పెద్ద ఎత్తున ఓట్లు వేశారని, జూన్ 4న వైసిపి విజయం ఖాయం మీడియా సమావేశంలో ఎస్ కోట వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి శ్రీనివాసరావు హాజరయ్యారు.

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి
# రూ.1,05116/-విరాళం అందజేత



**మొగల్తూరు, మే 14 (ఆంధ్ర పత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం కే.పీ.పాలెం నార్త్ గ్రామం పావురాల వారి మెరక నందు గల శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యం స్వామి ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన పావురాల అచ్చయ్య మనుమలు పావురాల గోపి అచ్యుత్, పావురాల సాయి తేజ్ లు (పావురాల రాంబాబు కుమారులు)రు 1,05116/-లు విరాళం మంగళవారం ఆలయ స్వామి వారి కమిటీ సభ్యులకు అందజేశారు. విరాళాధాత పావురాల కుటుంబ సభ్యులను స్వామి వారి ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్పీ తుషార్ డూడి ఆధ్వర్యంలో
# ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికల



**గుంటూరు, మే 14 (ఆంధ్రపత్రిక):** గుంటూరు జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణ తీరులో జిల్లా ప్రజల మన్ననలు పొందిన గుంటూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపిఎస్ గత కొన్ని రోజులుగా ముందస్తు పక్కా ప్రణాళికతో జిల్లా పోలీసు యంత్రాంగాన్ని ముందుండి నడిపించి జిల్లాలో ఎన్నికలు విజయవంతంగా పూర్తి చేసి గుంటూరు జిల్లా లో ప్రశాంత వాతావరణంలో సజావుగా, గుంటూరు జిల్లాలో ఎక్కడా రిపోలింగ్ లేకుండా సార్వత్రిక ఎన్నికలు నిర్వహించిన గుంటూరు జిల్లా పోలీసు అధికా రులు మరియు పోలీసు సిబ్బంది వారు ఎన్నికల విధి నిర్వహణలో తనకు పూర్తిగా సహాయ సహకారాలు అందించి ఎన్నికలు విజయవంతంగా పూర్తి చేసినందుకుగాను జిల్లా పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గుంటూరు జిల్లాలో అక్కడక్కడ చెదురు మదురు సంఘటనలు మినహా ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల విధులు నిర్వహించడంలో పోలీసు యంత్రాంగానికి జిల్లా ప్రజలు మరియు మీడియా ప్రతినిధులు అందించిన సహాయ సహకారాలు తీరును పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపి ప్రత్యేకంగా అభినందించిన గుంటూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపిఎస్.

## తెలుగుదేశం జనసేనకు
# అండగానిలిసిన వారికి ధన్యవాదాలు



**గోకవరం, మే 14 (ఆంధ్రపత్రిక) :** ఎన్ డి ఏ కూటమి తెలుగుదేశం పార్టీ జగ్గంపేట అసెంబ్లీ అభ్యర్థి జ్యోతుల నెహ్రూ, కాకినాడ పార్లమెంట్ అభ్యర్థి తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ విజయం సాధించాలని శ్రమించిన ప్రతి ఒక్కరికి గోకవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మంగరౌతు రామకృష్ణ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ముఖ్యం గా టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు ఎంతో బాధ్యతలను భుజాన్న వేసుకుని ముందుకు తీసుకెళ్లినందుకు వారందరికీ, అదేవిధంగా టిడిపి జనసేన అభ్యర్థుల గెలుపు కోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఓటు వేసిన ప్రజలందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గోకవరం మండలంలో పోలింగ్ ప్రశాంతంగా సాగే విధంగా సహకరించిన టువంటి గోకవరం పోలీస్ శాఖకు, అధికారులకు, ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఎన్డీఏ కూటమికి అధికారం ఖాయం: దాసరి బాబి



**నరసాపురం/మొగల్తూరు, మే 14 (ఆంధ్రపత్రిక) :** కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించడం ఖాయమని పశ్చిమగోదావరి జిల్లా బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షులు దాసరి బాబి అన్నారు. మంగళవారం మొగల్తూరులో ఆయన మా "ఆంధ్ర పత్రిక ప్రతినిధి"తో మాట్లాడారు. కేంద్రం లో ఎన్డీఏ కూటమి నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడుబోతుందని అదే తరహాలో రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి సహకారంతో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టడం ఖాయమని ఆయన తెలిపారు. రాష్ట్రంలో టిడిపి జనసేన బిజెపి పార్టీలకు చెందిన ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు జూన్ మూడో తేదీన విడుదలయ్యే ఫలితం ద్వారా ఘనవిజయం సాధిస్తున్నారని బాబి తెలిపారు. ఆంధ్ర రాష్ట్రంలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు దేశ విదేశాల నుండి ఓటర్లు పెద్ద ఎత్తున తరలివచ్చి వారి స్వగ్రామములలో ఓటు హక్కును వినియోగించుకున్న వరవడి ఎన్డీఏ కూటమి అధికారంలోనికి వచ్చేందుకు నిదర్శనం అన్నారు. నరసాపురం పార్లమెంట్ బిజెపి అభ్యర్థి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, నరసాపురం అసెంబ్లీ నియోజకవర్గం జనసేన పార్టీ అభ్యర్థి బొమ్మిడి నాయకర్ సోమవారం జరిగిన ఎన్నికల పోలింగ్ సర్వే పరిశీలించిన అనంతరం ఇద్దరు కూటమి అభ్యర్థులు బంపర్ మెజార్టీతో గెలుపొందుతున్నారని ఆయన తెలిపారు. ఎన్నికల ఫలితం కోసం ప్రజలు ఆత్రుతతో ఎదురుచూస్తున్నారని సుమారుగా 20 రోజులు తర్వాత ఫలితం వెలువడుతోందని బాబి తెలిపారు. ప్రస్తుతం వైకాపా ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత విధానాల వల్లే ప్రజలు విసుగెత్తుకుపోయి ఉన్నారని ప్రస్తుతం ఎన్డీఏ కూటమి (టిడిపి జనసేన బిజెపి)కు అధికారం సంసిద్ధతగా ఇవ్వడానికి ఉన్నారని బాబి తెలిపారు. కూటమి అభ్యర్థుల విజయానికి పనిచేసిన టిడిపి జనసేన బిజెపి పార్టీలకు చెందిన నాయకులకు అభిమానులకు కార్యకర్తలకు బాబి కృతజ్ఞతలు తెలిపారు.

## కుప్పు స్వామి చౌదరి
# ఖ్యాతిని పెంచుతున్న జెకెసి కళాశాల

### రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తి
### జస్టిస్ వి ఆర్ కె కృపాసాగర్




**గుంటూరు, మే 14(ఆంధ్రపత్రిక):** మనిషి సమగ్ర వికాసానికి విద్య మాత్రమే దోహదం చేస్తుందన్న స్పృహతో 56 సంవత్సరాల క్రితం జాగర్లమూడి కుప్ప స్వామి స్ఫూర్తితో నెలకొల్పిన జెకెసి కళాశాల ఖ్యాతి ఖండాంతరాలకు విస్తరించటం అభినందనీయమని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తి జస్టిస్ వి ఆర్ కె కృపాసాగర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక జాగర్లమూడి కుప్ప స్వామి చౌదరి డిగ్రీ కళాశాల 56వ వార్షికోత్సవం కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. కళాశాల మూల స్తంభాలైన కీర్తిశేషులు జాగర్లమూడి చంద్రమౌళి జాగర్లమూడి నరేంద్రనాథ్ విగ్రహాలకు పూలమాలలు వేసిన అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి ముఖ్య అతిథిగా పాల్గొన్న న్యాయమూర్తి కృపాసాగర్ మాట్లాడుతూ ప్రపంచీకరణ నేపథ్యంలో విద్యా జ్ఞానం అనంతంగా విస్తరించిందని దానిని అందుకుంటూ విద్యార్థులు సమగ్ర వికాసంతో వారు అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని ఉద్బోధించారు. కేవలం ర్యాంకులు మార్కులతో కాకుండా కమ్యూనికేషన్ స్కిల్స్, పర్సనాలిటీ డెవలప్మెంట్, కరెంట్ అఫైర్స్, కంప్యూటర్ పరిజ్ఞానంతో పాటు శారీరక మానసిక వికాసానికి దోహదపడే క్రీడలు, పోటీ పరీక్షల పట్ల ఆసక్తి కనపర్చాలని కోరారు. కళాశాల కార్యదర్శి, కార్య నిర్వహణ అధికారి జాగర్లమూడి మురళీ మోహన్ మాట్లాడుతూ కళాశాల ఆడిటోరియంను తీర్చిదిద్దుతున్నట్లు తెలియజేశారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల పాలక మండలి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా యు జి సి ఏ గ్రేడ్ గుర్తింపు పొందుతూ విద్యా ప్రమాణాల స్థాయిని నిలబెడు తున్నదని వివరించారు. కార్యక్రమంలో స్నాతకోత్సవ స్థాయి సంచాలకులు శరణు రామకృష్ణ ప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఇంటూరి నాగేశ్వరరావు, వైస్ ప్రిన్సిపల్ పరుచూరి గోపీచంద్ పాలకమండలి సభ్యులు, విశ్రాంత అధ్యాపకులు, నగర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## తిరు వర్ష నక్షత్ర ఉత్సవాలలో
# ఘనంగా అగ్రహార, తెప్ప ఉత్సవం

**నరసాపురం/మొగల్తూరు మే 14 (ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీ ఆదికేశవ ఎంబెరుమానార్ స్వామి వారి దేవస్థానములో భగవత్ రామానుజాచార్యులు వర్షతిరునక్షత్ర ఉత్సవాలలో మంగళవారం ఉదయం అలంకార తిరుమంజనం సాయంత్రం 6 గంటలకు అగ్రహారం ఉత్సవం అనంతరం అనంత పుష్కరిణిలో తెప్పోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. భక్తులకు ఆలయ వంశపారంపర్య ధర్మకర్త పుప్పాల ఆదినారాయణ మరియు ఆలయ కార్యనిర్వహణాధికారి చాగంటి సురేష్ నాయుడుల ఆధ్వర్యంలో సీనియర్ అసిస్టెంట్ తంగేళ్ల వెంకటేశ్వరరావు మరియు ఆలయ సిబ్బంది భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. వేలాది మంది భక్తులు ఈ కార్యక్రమాన్ని తిలకించారు.





## శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో

# ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

## 22 నుండి 24వ తేదీ వరకు వసంతోత్సవాలు





**తిరుమల,మే 14 : (ఆంధ్రపత్రిక):** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతంతో అమ్మ వారిని మేల్కొలిపి సహస్రనామార్చన, శుద్ధి నిర్వహించారు. అనంతరం ఉదయం 6 నుండి 9 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులను సర్వదర్శనానికి అనుమతించారు. శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో మే 22 నుండి 24వ తేదీ వరకు వార్షిక వసంతోత్సవాలు జరుగనున్నాయి. ఇందుకోసం ఈ నెల 21వ తేదీ సాయంత్రం 6 గంటలకు అంకురార్పణ నిర్వహిస్తారు. భక్తులు ఒక్కొక్కరు రూ.150 చెల్లించి వసంతోత్సవంలో పాల్గొనవచ్చు. ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 23వ తేదీ ఉదయం 7.45 గంటలకు స్వర్ణ రథోత్సవం కన్నులపండువగా జరుగనుంది. వసంతోత్సవాలు జరిగే మూడు రోజులు మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 4.30 గంటల వరకు శుక్రవారపు తోటలో అమ్మవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహించనున్నారు. రాత్రి 7.30 నుండి 8.30 గంటల వరకు ఆలయ నాలుగు మాడ వీధుల్లో అమ్మవారు విహరించి భక్తులను కటాక్షించనున్నారు. ఈ ఉత్సవాల కారణంగా ఈ నెల 21 నుండి 24వ తేదీ వరకు కల్యాణోత్సవం, సహస్రదీపాలంకారసేవ, 23న తిరుప్పావడ సేవ, 24న లక్ష్మి పూజ ఆర్జితసేవలను టీటీడీ రద్దు చేసింది.

## బోయకొండ ఈవో కార్యాలయంలో అగ్ని ప్రమాదం

# మూడు లక్షలు ఆస్తి నష్టం





**చౌడేపల్లి,మే14(ఆంధ్రపత్రిక):** శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో ప్రధాన పరిపాలన కేంద్రం భవనం నందు మంగళవారం తెల్లవారు జామున జరిగిన, అగ్ని ప్రమాదంలో రూ 3 లక్షల ఆస్తి నష్టం సంబంధించినట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. వారి కథనం మేరకు అమ్మవారి ఆలయం దగ్గర ఉన్న పరిపాలనా భవనంలో ఏర్పడ్డ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ మూలంగా భవనంలోని విలువైన ఎలక్ట్రానిక్ పరికరాలు, ఫర్నిచర్ ధ్వంసం అయినట్లు తెలిపారు. ఇటీవల నూతనంగా నిర్మించిన భవనంలో ఈ విధంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగడం గమనార్హం.

ఈ మేరకు ఆలయ చైర్మన్ నాగరాజు రెడ్డి, ఈవో చంద్రమౌళిలు సంఘటన స్థలాన్ని పరిశీలించి వెంటనే వాటి మరమ్మతులు చేయించాలని సిబ్బందిని ఆదేశించారు. కాగా సోమవారం రాత్రి కురిసిన వర్షానికి పిడుగు పడి ప్రమా దం సంభవించింది అని పలువురు అంటున్నారు. పిడుగుపాటుగా లేకుంటే విద్యుత్ షార్ట్ సర్క్యూట్ గా అన్నది తెలియాల్సి ఉంది. మంగళవారం తెల్లవారుజామున జరిగిన ఈ సంఘటన అధికారులు గోపియంగా ఉంచి మధ్యాహ్నం తర్వాత తెలుగులోకి తెచ్చారు. దీంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## ముక్కంటి సేవలో సినీ హీరో కృష్ణ సాయి



**శ్రీకాళహస్తి, మే 14 (ఆంధ్రపత్రిక):** జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామిని మంగళవారం సుందరాంగుడు సినీ కథానాయకుడు కృష్ణసాయి కుటుంబ సభ్యులతో కలసి మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. కృష్ణ సాయి మొదట రాహు-కేతు సర్పదోష నివారణ పూజలు చేయించుకున్నారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## టిడిపి కార్యకర్తలకు కృతజ్ఞతలు

# తెలిసిన మురళీమోహన్



**బంగారుపాళ్యం,మే 14(ఆంధ్రపత్రిక):** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాల్యం మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో మంగళవారం పూతలపట్టు నియోజకవర్గం టిడిపి అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళీ మోహన్ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా టిడిపి కార్యకర్తలు ఈ ఎన్నికలలో వీరోచితంగా పోరాడినట్లు తెలిపారు. ప్రలోభాలకు బెదిరింపులకు లొంగకుండా పార్టీ కోసం తన గెలుపు కోసం అహర్నిశలు కష్టపడిన పార్టీ కార్యకర్తలకు జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు. ఇప్పటిలాగే ఎప్పటికీ తనను ఆశీర్వదించాలని,ఎట్టి పరిస్థితులలోనూ తాను పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షు డు ఎన్.పి.జయప్రకాష్ నాయుడు జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కోకా ప్రకాష్ నాయుడు, నాయకులు ఎన్.పి.ధరణి నాయుడు,జనార్దన్ గౌడ్ మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేపై దాడిని ఖండించిన వైసిపి నేతలు



**బంగారుపాళ్యం మే 14(ఆంధ్రపత్రిక):** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాల్యం మండల పరిధిలోని నలగాంపల్లి గ్రామ పంచాయతీలో సోమవారం రాత్రి పోలింగ్ సందర్భంగా టిడిపికి చెందిన అల్లరి మూకలు మాజీ ఎమ్మెల్యే,వైసీపీ నాయకురాలు లలిత కుమారిపై దాడికి యత్నించినట్లు ఆమె తెలిపారు. ఈదాడిలో లలిత కుమారికి చెందిన వాహనం స్వల్పంగా ధ్వంసం అయిందని. ఈవిషయం తెలుసుకున్న వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ కుమార్,ఎంపీ అభ్యర్థి రెడ్డప్ప లు మంగళవారం నలగాం పల్లిలోని లలితకుమారి నివాసానికి చేరుకుని ఆమెను పరామర్శించారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరిగితే ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పాలఏకిరి కార్పొరేషన్ చైర్మన్ ఎం.బి. కుమార్ రాజా,మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి,వైస్ ఎంపీపీ శిరీస్ రెడ్డి,కిషోర్ కుమార్ రెడ్డి, దత్తాత్రేయ రెడ్డి,మొగిలి గజేంద్ర, ప్రభు నాయుడు,తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్థిక మంత్రి బుగ్గన పై

# ఎస్సీ ఎస్టీ కేసు నమోదు



**డోన్, మే 14 (ఆంధ్రపత్రిక):** రాష్ట్ర ఆర్థిక మంత్రి డోన్ వైఎస్ఆర్సిపి అభ్యర్థి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పై బేతంచెర్ల పోలీసులు ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేశారు. అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సం దర్భంగా సోమవారం ఎన్నికల పోలింగ్ సరళిని పరవేక్షిస్తున్న ఇండిపెండెంట్ అభ్యర్థి పిఎన్ బాబుపై మంత్రి బుగ్గన రాజారెడ్డి బేతంచెర్ల మున్సిపల్ చైర్మన్ చలం రెడ్డి తో పాటు మరికొందరు దాడి చేసి వాహ నాలను ధ్వంసం చేసినట్లు పియన్ బాబు ఫిర్యాదు చేశారు. కులం పేరుతో దూషించడమే గాక దాడికి పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. పియన్ బాబు ఫిర్యాదు మేరకు బుగ్గనతో పాటు చలం రెడ్డి మరికొ ందరిపై 109/2024 %u/s 427 r/w 34 IPC, 3(1)(r%),3(1) సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్టు బేతంచెర్ల హెడ్ కానిస్టేబుల్ మాసం భాష కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## కడుపు నొప్పి తట్టుకోలేక తాపీమేస్త్రి ఆత్మహత్య



**బంగారుపాళ్యం,మే 14(ఆంధ్రపత్రిక):** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం కాటప్పగారిపల్లిలో తాపీ మేస్త్రిగా పని చేస్తూ జీవనం సాగిస్తున్న కృష్ణ మూర్తి (42)కి గతం లో అపెండెక్స్ ఆపరేషన్ జరిగింది.కానీ కొన్ని నెలలుగా తీవ్రమైన కడుపు నొప్పితో బాధప డుతున్నాడు.కడుపు నొప్పి తట్టుకోలేక మంగళ వారం ఇంట్లోనే ఒడిస్సా కులు తిని ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు చీలాపల్లి ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించినట్లు ఎఎస్సై వల్లెమ్మ తెలిపారు. సిఐ లక్ష్మయ్య ఆదేశాలతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

## భార్యపై అనుమానంతో కత్తితో దాడి



**యాదమరి, మే 14 : (ఆంధ్రపత్రిక):** చిత్తూరు జిల్లా యాదమరి మండలంలో భార్యపై అనుమానంతో కత్తితో దాడి చేసిన దారుణ సంఘటన చోటు చేసుకుంది. గుడిపాల మండలం పేయనపల్లి చెందిన స్వాతిని మేనమామ ఉమాపతికిచ్చి పెళ్లి చేశారు. వీరికి 9 ఏళ్ల కుమార్తె సదాశ్రీ ఉంది. ఉమాపతికి భార్య స్వాతి పై అనుమానం కలగడంతో వీరిద్దరికీ మనస్పర్ధలు చెలరేగి గొడవలు జరిగేవి. మంగళవారం ఉదయం జెసిబి డ్రైవర్ గా పనిచేసే ఉమాపతి యాదమరి మండల పరిధిలోని ముత్తరపల్లి వద్ద గల షెడ్డు సమీపంలో ఉండగా మరోమారు ఇద్దరూ ఘర్షణ పడ్డారు. ఈ క్రమంలో కోపంతో భర్త కత్తితో విచక్షణారహితంగా తల,చేతులు, కాళ్ళు శరీరం ఆమెపై దాడి చేసి పరారయ్యాడు. ఘటనలో తీవ్రంగా గాయపడ్డ స్వాతిని స్థానికులు గమనించి హుటాహుటిన ఆమెను చిత్తూరు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. స్వాతి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెస్ట్ సిఐ రవిశంకర్ రెడ్డి, యాదమరి ఎస్సై రామాంజనేయులు తెలిపారు.

## ఘనంగా శ్రీ శ్రీ శ్రీ ఎల్లమ్మ తల్లి తిరుణాల మహోత్సవం



**సదుం మే 14 (ఆంధ్రపత్రిక):** చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గ పరిధిలోని సదుం మండల పరిధిలోని తాటిగుంట పాలెం పంచాయతీ పాపి రెడ్డి పల్లెలో మంగళవారం శ్రీ శ్రీ శ్రీ ఎల్లమ్మ తిరుణాల ఘనంగా అత్యంత వైభవంగా నిర్వహించారు. నూతన ంగా నిర్మించిన ఆలయం లో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట నిర్వహి ంచి 40 రోజులు అయిన సందర్భంగా ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని విశేషంగా అలంకరించి అభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారికి కుంకుమ అభిషేకం చేసి అనంతరం గ్రామంలోని అన్ని వీధుల్లో ఊరేగించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు మరియు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త దామోదర, వాసు, మధు, రెడ్డి వారి పల్లి సర్పంచ్ హనుమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగల ధ్వజారోహణం



**చౌడేపల్లి,మే14(ఆంధ్రపత్రిక):** స్థానిక మృత్యుంజయశ్వర స్వామి ఆలయంలో మంగళవారం కన్నుల పండుగల రజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధానార్చకుడు రాజశేఖర్ దీక్షితులు ఆధ్వర్యంలో ఉదయాన్నే స్వామివారికి విషెస్ అభిషేకం అలంకరణ గావించారు, అనంతరం ధ్వజారోహణాన్ని కన్నుల పండుగల నిర్వహించారు. పగలు ధ్వజారోహణ కార్యక్రమానికి పద్మశాలి కులస్తులు రాత్రి సింహ వాహనానికి విశ్వబ్రాహ్మణులు ఉభయదారులుగా వ్యవహరించారు.

## నా కార్యకర్తలు జోలికొస్తే ఊరుకునేది లేదు

### వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్



**గూడూరు ,మే 14 : (ఆంధ్రపత్రిక):** వైసిపి నాయకులు, కార్యకర్తలు జోలికొస్తే ఊరుకునేది లేదని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ పేర్కొన్నారు. సోమవారం గూడూరు పట్టణంలోని సనత్ నగర్ లో నీ వైసీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిల్లకూరు లో ఎలక్షన్ రోజు జరిగిన ఘటన ఎంతో కలచివేసిందన్నారు. టిడిపి వాళ్లు విధ్వంసం సృష్టించి మా నాయకులపై కార్యకర్తలపై అసత్య ప్రచారాలు చేయడం సబబు కాదన్నారు. గూడూరు నియోజకవర్గ చరిత్రలో ఇటువంటి ఘటన ఎప్పుడు జరగలేదన్నారు. ఇలా చేయడం వలన గూడూరు కి మచ్చ ఏర్పడిందన్నారు. ప్రశాంత వాతావరణంలో జరుగుతున్న ఎలక్షన్ ను టిడిపి అల్లరి మూకలు రాద్ధాంతాలు చేసి ఓటర్లు భయభ్రాంతులకు గురిచేసారన్నారు.

ఇకనైనా ఇటువంటి చర్యలు మానుకోవాలని సూచించారు. వైసిపి కార్యకర్తలు, నాయకులు నా కుటుంబ సభ్యులు అని వాళ్ళ జోలికొస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. కచ్చితంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షుడు మల్లు విజయకుమార్ రెడ్డి , వాయుగండ్ల నాగరాజు, తాళ్లూరు శ్రీనివాసులు, పాల్గొన్నారు.

## పోటీ పరీక్షల శిక్షణకు జాతీయ స్థాయిలో అగ్రగామి విశ్వం

### ఏ.పి.ఆర్.జే.సి.-2024 ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ప్రథమ, ద్వితీయ,తృతీయా ర్యాంకులతో "విశ్వం" సంచలన విజయం -రాష్ట్ర స్థాయిలో 10 లోపు 9 ర్యాంకులు సాధించిన ఏకైక విద్యా సంస్థ విశ్వం





**తిరుపతి, మే 14 : (ఆంధ్రపత్రిక):** రాష్ట్ర స్థాయిలో 2024 విద్యా సంవత్సరంలో ఏ.పి.ఆర్. జే.సి. (ఆంధ్ర ప్రదేశ్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ )ప్రవేశానికి ఏప్రిల్ 25వ తేదీన నిర్వహించిన ఎంట్రెన్స్ టెస్ట్ ఫలితాల్లో తిరుపతి విశ్వం విద్యా సంస్థలో శిక్షణ పొందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రథమ, ద్వితీయ, మరియు తృతీయా ర్యాంకులతో పాటు వివిధ విభాగాల్లో 10 లోపు 9 ర్యాంకులు సొంతం చేసుకుని విశ్వం విద్యా సంస్థలకు తిరుగులేదని నిరూపించారు. పి.హేమ శ్రీ (హాల్‌టికెట్ నెం.:2461910005) మరియు కే.నిత్యశ్రీకల్యాణి (హాల్‌టికెట్ నెం.: 2451910004) రాష్ట్ర స్థాయి ప్రథమ ర్యాంకులు సాధించారు, ఓ.ధీరజ్(హాల్‌టికెట్ నెం.:2461910003) రాష్ట్ర స్థాయి ద్వితీయ ర్యాంకులు, పీ.మేఘన (హాల్‌టికెట్ నెం.:24619100004),ఆర్.మహిత (హాల్‌టికెట్ నెం.:2451910007) రాష్ట్ర స్థాయి తృతీయా ర్యాంకులు సాధించారు, కే.చరిత (హాల్‌టికెట్ నెం.:2461910001) రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంకు,ఆర్.రెడ్డి చరణ్ రెడ్డి (హాల్‌టికెట్ నెం.:2451910008) రాష్ట్ర స్థాయిలో 5వ ర్యాంకు, సీ.లేఖన (హాల్‌టికెట్ నెం.:2451910002) రాష్ట్ర స్థాయిలో 6వ ర్యాంకు, డీ.నవదీప్ నాయక్ (హాల్‌టికెట్ నెం.:2451910003) రాష్ట్ర స్థాయిలో 7వ ర్యాంకులు సాధించి ప్రభంజనం సృష్టించారు.ఈ కార్యక్రమంలో విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ యన్.విశ్వ నాథ్ రెడ్డి మాట్లాడుతూ పోటీ పరీక్ష ఏదైనా విశ్వం విద్యార్థులకు రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో మొదటి ర్యాంకు సాధించడం ఆనవాయితీగా మారింది అని తెలియజేశారు, గత 34 సంవత్సరాలుగా సంచలన ఫలితాలు సాధించి రికార్డులు తిరిగి రాయడం తమ విద్యార్థుల ఫలితాలతో సాధ్యమవుతుందని ధీమా వ్యక్తం చేశారు.పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తూ విద్యే ప్రథమ ధ్యేయంగా బోధిస్తున్నటువంటి అధ్యాపక బృందానికి విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు సంస్థ అధినేత కృతజ్ఞతలు తెలియజేశారు.

స్ఫూర్తిదాయకమైన విద్యను అందిస్తూ విజయ సాధనకు తోడ్పడటం "విశ్వం" విద్య సంస్థలకు సాధ్యం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వం విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ యన్.విశ్వచందన్ రెడ్డి, కరస్పాండెంట్ తులసి విశ్వనాథరెడ్డి,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొని విద్యార్థుల్ని అభినందించారు.

# ప్రతి ఒక్కరు టీకాలు వేసుకోవాలి

### ఆరోగ్య విస్తరణాధికారి ఉదయభాస్కర్





**సదుం మే 14 (ఆంధ్రపత్రిక) :** చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గ పరిధిలోని సదుం మండలం లో 60 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరు టీకాలు వేసుకోవాలని ఆరోగ్య విస్తరణాధికారి ఉదయభాస్కర్ అన్నారు. మంగళవారం ఆయన ఆధ్వర్యంలో సదుం మండలం లోని నడిగడ్డ, ముతుకువారిపల్లి, కురవపల్లి, వేణుగోపాలపురం, కసిరెడ్డి గారి పల్లె తదితర గ్రామాల్లో టీకాలు గురించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి చిన్న పిల్లల అప్పుడు టీకాలు వేసి ఉంటారని అవి ప్రస్తుతం చాలావరకు తుడిచి పెట్టుకుపోయాయని ఇప్పుడు మళ్లీ కొత్తగా వేస్తామని చెప్పారు. 60 ఏళ్ళు దాటిన వారిలో గుండె ఆపరేషన్ చేసుకున్న వారికి, మధుమేహలకు, గుండె సంబంధించిన వ్యాధులు ఉన్న వారికి ఈ టీకాలు వేయడం లేదన్నారు. అదేవిధంగా మిగిలిన వారంతా ఈ టీకాలు వేసుకుంటే ఆరోగ్యానికి మంచిదని చెప్పారు. వేసవి కాలం సందర్భంగా ప్రతి ఒక్కరు తమ మహిళ ల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు పెట్టుకొని మధ్యాహ్నం తాగాలని సూచిం చారు. వీటిని తాగడం వల్ల వడదెబ్బకు లోను కాకుండా ఉంటా రని చెప్పారు. గ్రామాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయనతోపాటు సిహెచ్ఓ మౌనిష, సచివాలయం ఏఎన్ఎం సుజాత, ఏఎన్ఎం రుక్మిణి, ఆశ వర్కర్లు పార్వతమ్మ శ్యామల గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన నవమ వార్షిక బ్రహ్మోత్సవములు





**అమలాపురం,మే 14 (ఆంధ్రపత్రిక) :** అమలాపురం కిమ్స్ వైద్య కళాశాల ప్రాంగణంలో గల శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో మూడు రోజులపాటు జరుగుచున్న నవమ వార్షిక బ్రహ్మోత్సవములలో చివరి రోజు 14వ తేదీ మంగళ వారం ఉదయం సుదర్శన హోమము, పూర్ణాహుతి మరి యు చక్ర స్నానం ఘనంగా జరిగాయి. కిమ్స్ చైర్మన్ శ్రీ కె.వి.వి. సత్యనారాయణ రాజు (చైతన్య రాజు), ఎం.డి. శ్రీ కె.రవి కిరణ్ వర్మ మరియు ఇ .డి శ్రీ కె.శశి కిరణ్ వర్మ సకుటుంబ సమేతంగా ఈ కార్యక్రమాల లో పాల్గొన్నారు. మధ్యాహ్నం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి గ్రామోత్స వం వైభవంగా జరిగింది. అనేక మంది భక్తులు ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు.సాయంత్రం గం.5.00 లకు విశ్వక్సేన పూజ, పర్యంక శయనోత్సవం, ఆశీర్వచనము మరియు పండిత సత్కారం కార్యక్రమ ములతో బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిసాయి. పలువురు భక్తులు మరియు పుర ప్రముఖులు ఈ కార్యక్రమాలలో పాల్గొని శ్రీ వేంకటేశ్వర స్వామి సేవలో తరించారు.

### స్ట్రాంగ్ రూములలో భద్రతా ఏర్పాట్ల ప్రక్రియను

# పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్



**అమలాపురం,మే 14 (ఆంధ్రపత్రిక):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలు అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి ఈనెల 13 సోమవారం నిర్వహించిన పోలింగ్ ప్రక్రియ ముగిసిన తదుపరి రాత్రి అంతా సెక్టార్లవారీగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు పోలింగ్ సామాగ్రి కాట్రేనికోన మండలం చెయ్యేరు గ్రామ పరిధిలోని శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాలకు వాహనాలలో చేరు కున్నాయని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా తెలిపారు. సోమవారం రాత్రి జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాల నందు ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రంలో నియోజక వర్గాల వారి వాహనాలలో పోలింగ్ సిబ్బంది తీసుకుని వచ్చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు పోలింగ్ సామాగ్రిని స్వీకరణ స్ట్రాంగ్ రూములలో భద్రతా ఏర్పాట్ల ప్రక్రియను ఆయన స్వయంగా నిశితంగా పర్యవేక్షించడం జరిగింది. ఆయా రిటర్నింగ్ అధికారుల పరిశీలన అనంతరం అభ్యర్థుల భవితవ్యం నిక్షిప్తమై ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు పోలింగ్ అనంతరం చట్టబద్దంగా నింపి సమర్పించాల్సిన పోలింగ్ సామాగ్రిని పోలింగ్ సిబ్బంది ద్వారా స్వీకరించి వారికి కేటాయించిన స్ట్రాంగ్ రూములలో భద్ర పరిచారు. అనంతరం రిటర్నింగ్ అధికారులు సమక్షంలో ఆయా స్ట్రాంగ్ రూముల కు సీల్డ్ వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి, ఎం వెంకటే శ్వర్లు రిటర్నింగ్ అధికారులు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్,జి కేశవర్ధన్ రెడ్డి, జీవివి సత్యనారాయ ణ, ఏ శ్రీరామచంద్ర మూర్తి, డివిఎస్ ఎల్లారావు, వి మదన్ మోహన్ రావు ఎస్ సుధాకర్ ఏఆర్ఓలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కూటమిదే అధికారం



**కాకినాడ, మే 14 (ఆంధ్ర పత్రిక):** రాష్ట్రంలో అరాచక పాలనకు ముగింపు పలికి టీడీపీ, బీజేపీ, జనసేన కూటమికి అధికారం అప్పగిస్తున్నారని రాష్ట్ర టీడీపీ కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు అన్నారు. కాకినాడ పార్లమెంట్ పరిధిలో పార్లమెంటుతో పాటు అన్ని అసెంబ్లీ స్థానాలను కూటమి కైవసం చేసుకుంటుందని రాష్ట్రవ్యాప్తంగా భారీ ఎత్తున యువ ఓటర్లు పాల్గొని కూటమికి ఓట్లు వేసి తమ మద్దతుపలికినట్లు చెప్పారు. మంగళవారం స్థానిక రమణయ్యపేటలో ఉన్న దాసు కార్యాలయంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ పార్లమెంట్ పరిధిలో ఉన్న అన్ని నియోజకవర్గాలలో కూటమికి ఓటర్లు పట్టం కట్టనున్నారని అందువల్ల వారంతా ఉదయం ఆరు గంటలకే పోలింగ్ కేంద్రాల వద్దకు బారులు తీరడం నిదర్శనమన్నారు. రాష్ట్రంలో కూటమి 130 అసెంబ్లీ, 23 ఎంపీ సీట్లు కైవసం చేసుకుంటుందని చెప్పారు. కాకినాడ సిటీ, కాకినాడ రూరల్లో అరాచక పాలన జరుగుందని దీనికి ముగింపు పలుకుతున్నారన్నారు. రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ఎన్నికల కమిషన్, పోలీస్ శాఖ ఎన్నో ప్రయత్నాలు చేసి అరికట్టారన్నారు వైసీపీకి తొత్తులుగా వ్యవహరించే పోలీసులను ఎన్నికల కమిషన్ ముందుగానే బదిలీ చేయడం వల్ల ప్రశాంతంగా పోలింగ్ జరిగిందన్నారు. తమ టీడీపీ అధినేత చంద్రబాబు మళ్లీ తాను సీఎంగానే అసెంబ్లీకి వెళ్తానని చెప్పిన వ్యాఖ్యలను ఓటర్లు గుర్తుపెట్టుకుని ఆయన సవాల్ స్వీకరించి అసెంబ్లీలోకి పంపేందుకు అధిక శాతం ఓటింగ్ నమోదుకు సహకరించారన్నారు. తాము రాష్ట్రవ్యాప్తంగా సుమారు 45 అసెంబ్లీ, 25 పార్లమెంట్ స్థానాల్లో పర్యటన చేసి కూటమి గెలుపునకు ప్రచారం చేశామన్నారు ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటామంటూ ఓటర్లు ఉదయం నుంచి పోలింగ్ కేంద్రాల వద్దకు రావడం పట్ల వారికి ధన్యవాదాలు తెలిపారు. దొంగల ముఠా, గంజాయి, భూకబ్జాల నాయకుల పాలన నుంచి ఈ రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు యువత ముందుకు రావడం అభినందనీయమని దాసు పేర్కొన్నారు.ఈ సమావేశంలో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు బాజిబోయిన వెంకటేష్ నాయుడు, జిల్ల రంగ నాయకులు, వాసిరెడ్డి జ్యోతి వీరకుమార్, బావిశెట్టి ప్రసాద్, సిద్దు నూకరాజు, తుమ్మలపల్లి వాసు, నవర చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చేది మళ్లీ వైయస్సార్ ప్రభుత్వమే

**సహకరించిన అందరికీ కృతజ్ఞతలు**

**అభివృద్ధి సంక్షేమానికి పునరంకితమవుతా**

**రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా**



**కోరుకొండ, మే 14 (ఆంధ్రపత్రిక) :** రాష్ట్రంలో మరోసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని తూర్పుగోదావరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాజానగరం శాసన సభ్యులు జక్కంపూడి రాజా పేర్కొన్నారు. మంగళవారం ఎమ్మెల్యే రాజా ఎన్నికలలో సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ, రాజానగరం నియోజకవర్గ ప్రజలు కులమతాలకు అతీతంగా నన్ను 2019ఎన్నికల్లో మంచి మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపించి నందుకు శక్తివంచన లేకుండా, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసానన్నారు. అభివృద్ధితో పాటు సంక్షేమ ఫలాలు అర్హులందరికీ అందించడం జరిగిందని, రాష్ట్రంలోనే నెంబర్ వన్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడా నికి చేసిన ప్రయత్నానికి ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి అండదండలు అందించా రని తెలియజేశారు. ప్రజల సహకారంతో మరోసారి రాజానగరం నియోజకవర్గం నుంచి వైసిపి అభ్యర్థిగా పోటీ చేయడం జరిగిందని, అందుకు అనుగుణం గానే నియోజకవర్గ ప్రజలు మద్దతుగా నిలిచారని, సోమవారం జరిగిన పోలింగ్‌లో అత్యధికంగా ప్రజలు పాల్గొని తమ ఓటు హక్కు వినియో గించుకోవ డంపై వైసిపి విజయాన్ని స్పష్టం చేస్తోందన్నారు. ప్రజల స్పందన చూస్తుంటే ఖచ్చితంగా మరోసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఇందుకు సహకరించిన ఓటరులకు, రేయింబవళ్లు తనతో నడిచిన వైసిపి నాయకులు, కార్యకర్తలకు సదా రుణపడి ఉంటానని అందరికీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా కృతజ్ఞతలు తెలియజేశారు. వచ్చేది వైసిపి ప్రభుత్వమేనని, రాజానగరం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయడానికి, ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దానికి పునరంకిత మవుతానని ఆయన స్పష్టం చేశారు.

# నందివాహనంపై ఊరేగిన వీరేశ్వరుడు



**ఐ. పోలవరం, మే 14, ఆంధ్రపత్రిక:** నిత్యకళ్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న మురమళ్ళ శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరేశ్వర స్వామి వారి ఆలయంలో బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని మంగళవారం స్వామి వారు అమ్మవారు నంది వాహ నంపై గ్రామోత్సవం చేశారు. ఈ నెల 11 నుండి 15 వరకు ఆలయంలో బ్రహ్మశ్రీ యనమండ్ర సత్య సీతారామ శర్మ ఆద్వర్యంలో బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవోపే తంగా జరుగుతున్నాయి. నాల్గవరోజు కార్యక్రమాలలో భాగంగా ఉదయం విశేష అభిషేకం, చండీ హోమం, కళా హోమాలు, సాయంత్రం నంది వాహనంపై ఊరేగింపు, సదస్యం, సభా పూజ, పండిత సత్కారం తదితర కార్యక్రమాలు జరిపారు. జిల్లా నలుమూలలనుండి వేద పండితులు పాల్గొన్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి మాచిరాజు లక్ష్మినారాయ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

# రాష్ట్రంలో జగనన్న విజయం తథ్యం



**అయినవిల్లి, మే 14 (ఆంధ్రపత్రిక):** రాష్ట్రంలో మరొకసారి జగన్మోహన్ రెడ్డి విజయం సాధించ బోతు న్నారు అని రాష్టనికి జగనన్న పాలన అవసరం ఎంతైనా ఉంది అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు..ఎమ్మర్పిఎస్. నేత చేట్ల రామారావు అశాబావం వ్యక్తం చేశారు ఈసందర్బంగా అయన మాట్లాడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అంటే బడుగు బలహీన వర్గాల వారి పార్టీ అని అన్నారు నవ్యంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జీవించే ప్రతి కులంలో ఉండబడే బడుగు బలహీన వర్గాల నిరుపేదల జీవన విధానం అభివృద్ధి చేందాలనే ఉద్దేశంతో నవరాత్నాల రూపంలో సంక్షేమ పదకాలు ప్రవేశపెట్టిన గొప్ప సంకల్పంతో పేదప్రజల నిత్య అభివృధికై సామాన్యుడి అభ్యున్నతకై నిత్యం శ్రమించిన గొప్ప పరిపాలన దక్షకుడు వైయస్.జగన్మోహన్ రెడ్డి అని అన్నారు అలాంటి గొప్ప నాయకుడి గొడుగు నీడలో సామాన్యుల మైన మాలాంటి వారు ఎందరో నిత్యం పార్టీ కొసం శ్రమిస్తున్నామంటే ఆయన ఇచ్చిన భరోసా అన్నారు వైయస్.రాజశేఖర్ రెడ్డి మరణం అనంతరం వైఎస్.జగన్మోహన్ రెడ్డి ఓదార్పు యాత్రలు చేసి చనిపోయిన ప్రతికుటుంబాన్ని పరామర్శించి 2011లో పార్టీ స్థాపించి 2014లో ప్రతిపక్షంలో కూర్చుని 2019లో అత్యధిక మెజార్టీ సీట్లతో అధికారం చేపట్టి ప్రజా సంక్షేమ పాలన నడిపించి అనంతరం 2024లో మళ్లీ ఓంటరిగానే పోటీ చేసి తెలుగుదేశం జనసేన బిజెపి అనేవి మహా కూటమికాదు అది మహా బూటకం మని మహా కూటమిని చిత్తుచిత్తుగా ఓడించి మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్న కాబోతున్నారు అన్నారు మా జగనన్న గొడుగు నీడలో మాలాంటివారు ఎంతో మంది నిరుపేద కుటుంబంలో పుట్టినటువంటి సామా న్య రైతు కుటుంబంలో పుట్టినటువంటి సామాన్య కార్యకర్తలకు ప్రతి ఇంటికి ప్రజా సంక్షేమ పాలన అంది స్తూ రాజకీయ పదవులు ఇచ్చి సామాన్యుడను కూడా రాజకీయ అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తూ న్నారని నమ్ముతూన్నాను అని భవిష్యత్తులో పార్టీ కోసం కష్టపడ్డ మాలాంటి సీనియర్ సిన్సియర్ కార్య కర్తలకు రాజకీయ పదవుల విషయంలో కచ్చితంగా మేలు చేసే ఏకై ముఖ్యమంత్రి జగనన్న అన్నారు జరిగిన 2024 ఎన్నికల్లో నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉండబడే ప్రతి సామాన్యుడు జగనన్న పక్షాన నిల బడి ఓటు రూపంలో కృతజ్ఞత చూపించారు అని చేట్ల.రామారావు అన్నారు ప్రజా తీర్పు కొన్ని రోజుల్లో రాబోతుంది. అని జగనన్న ముఖ్యమంత్రి కాబోతున్నారు ప్రజా సంక్షేమ పాలన రాబోతుంది ఇది తథ్యంమని చేట్ల రామారావు అన్నారు.

### ఇవి జగన్‌కి కూటమికి

# మధ్య జరిగిన ఎన్నికలు

**రాబోయేది రాష్ట్రంలో కేంద్రంలో కూటమి ప్రభుత్వమే**

**మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్**



**కోరుకొండ, మే 14 (ఆంధ్రపత్రిక) :** ఇవి స్థానిక అభ్యర్థు మధ్య జరిగిన ఎన్నికలు కావని, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పార్టీకి కూటమికి మధ్య ఎన్నికలు జరిగాయని, రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ కూటమి ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని రాజనగరం మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ తెలియజేశారు. కోరుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన కొంత మంది విలేకరులతో మాట్లాడారు. మరలా కరోనా వస్తుందంటే ప్రజలు ఎంత భయపడతారో, జగన్ మళ్లీ అధికారంలోకి వస్తారంటే అంత భయపడి పోలింగ్ లో హాజరై ఓటు వేశారన్నారు. భవిష్యత్తు కోసం యువత ఉత్సాహంగా ఎన్నికల్లో పాల్గొన్నారని, రాష్ట్రంలో ప్రజలంతా ఓటు విలువను తెలుసుకుని మంచి పార్టీకి ఓటు వేయాలని విచక్షణతో ఈసారి ఎన్నికల్లో ఓటు వేశారన్నారు. రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ రాబోయేది కూటమి ప్రభుత్వమేనని ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు, ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ ఎన్నిక అవ్వడం ఖాయమని వెంకటేష్ ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు ప్రలోభాలు పట్టించుకోలేదని ఆయన తెలియజేశారు. ఎన్నికల కమిషన్ పగడ్బందీగా ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహించడం ద్వారా ప్రజల్లో విశ్వాసాన్ని పెంచిందన్నారు. జూన్ 4వ తేదీ నుంచి రాష్ట్రంలో సుఖవంతమైన పాలన రాబోతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈసమావేశానికి హాజరైన పార్టీ నాయకులు కార్యకర్తలు బుధవారం మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ జన్మదినం కావడంతో తెలుగుదేశం పార్టీ కేకును పెందుర్తి వెంకటేష్ చేతుల మీదుగా కట్ చేయించారు. ఈకార్యక్రమంలో రాజానగరం నియోజకవర్గానికి చెందిన పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### నరసాపురంలో 40 వేల ఓట్ల మెజార్టీతో

# "నాయకర్" గెలుపు ఖాయం

**జనసేన పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బొమ్మిడి నాయకర్**



**మొగల్తూరు, మే 14 (ఆంధ్ర పత్రిక):** పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం నియోజకవర్గం ఎన్డీఏ బలపరి చిన నరసాపురం నియోజకవర్గం జనసేన పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బొమ్మిడి నాయకర్ బంపర్ మెజార్టీతో ఘన విజయం సాధించడం ఖాయమని నరసాపురం నియోజక వర్గం జనసేన పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇంజేటి దానం అన్నారు. మంగళవారం మొగల్తూరులో ఆయన మా "ఆంధ్ర పత్రిక ప్రతినిధి" తో మాట్లాడారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభావం వల్ల జనసేన టిడిపి బిజెపి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు అభి మానులు కలిసి ఏకత్రాటిపై ఎన్నికల ప్రచారం ముమ్మరంగా పనిచేయడం వల్ల నరసాపురం నియోజకవర్గంలో బొమ్మిడి నాయకర్ సుమారు గా 40 వేల మెజార్టీతో నరసాపురం నియోజ కవర్గం వైకాపా అసెంబ్లీ అభ్యర్థి పై ఘనవిజయం సాధిస్తున్నారని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్ర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ (చిన్న) నాయకత్వంలో పార్టీ అభిమానులు కార్యకర్తలు నాయకులు కలిసి బాగా పనిచేయడం వల్లే మంచి మెజార్టీ రేసులో నాయకరు ఈరోజు నిలబడుతున్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ (చిన్న)నాయకత్వంలో నరసాపురంలో బొమ్మిడి నాయకర్ విజయానికి పనిచేసిన కృషి ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. నరసాపురం నియోజకవర్గంలో ఎస్సీ సోదరులంతా జనసేన గెలుపుకు మరియు బిజెపి గెలుపుకు బాగా పనిచేశారని ఆయన తెలిపారు. రాష్ట్ర జనసేన పార్టీ వ్యవస్థాపకులు పవన్ కళ్యాణ్ కు నరసాపురంలో జనసేన అసెంబ్లీ అభ్యర్థి బొమ్మిడి నాయకర్ సుమారుగా 40 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించి గిఫ్టుగా పంపడం జరుగుతుందని దానం తెలిపారు. రాష్ట్ర అసెంబ్లీకి జనసేన పార్టీ ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ తో బొమ్మిడి నాయకర్ ఎమ్మెల్యే హెూదాలో అడుగు పెట్టడం ఖాయమని ఆయన జోశ్యం తెలిపారు. నరసాపురం నియోజకవర్గంలో జనసేన,బిజెపి కూటమి అభ్యర్థులు గెలుపునకు పనిచేసిన అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

### తూర్పుగోదావరి జిల్లాలో

# ఓటింగ్ ప్రక్రియ పూర్తి..

**కేంద్ర బలగాలు రక్షణలో స్ట్రాంగ్ రూమ్లో బ్యాలెట్ బాక్స్..**



**రాజమహేంద్రవరం, మే 14(ఆంధ్రపత్రిక):** జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు ఓటింగు ప్రక్రియ పూర్తి చేసినట్లు ఆయా ఇవిఎమ్‌లని రాజమండ్రీ పార్లమెంటు, రాజమండ్రీ సీటీ అసెంబ్లి నియోజక వర్గ ఎన్నికల సాధారణ పరిశీలకులు కె. బాల సుబ్రహ్మణ్యం సమక్షంలో స్క్రూటిని అనంతరం కేంద్ర బలగాలు రక్షణలో స్ట్రాంగ్ రూంలో భద్ర పరుచుట జరిగినదని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డా కె. మాధవీలత తెలియ చేశారు. మంగళవారం ఉదయం స్థానిక నన్నయ్య యూనివర్సిటీ లో ఈస్ట్ బ్లాక్ రెండవ ఫ్లోర్ లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లో ఈ వి ఎమ్ యూనిట్స్ భద్రపరిచి గదులకు సీల్ వెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా మే 13 సోమవారం రోజున పోలైన ఓట్లను అనుసరించి ఈవిఎమ్ లలో పోలైన ఓట్లు ఫారం 17 ఎ రిజిస్టర్, పి వో డైరీ 17 సి అనుసరించి స్క్రూ టిని ప్రక్రియ నిర్వహిం చారు. ఈమేరకు రికార్డుల నిర్వహణ, ఈ వి ఎమ్ యూనిట్స్ లో పోలైన ఓట్ల సంఖ్య రాజకీయ పార్టీల, అభ్యర్థుల సమక్షంలో స్క్రూటిని నిర్వహించి టాలీ అవడం పట్ల పరిశీలకులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియలో రాజమండ్రీ సిటి నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి, మునిసిపల్ కమిషనర్ కే. దినేష్ కుమా ర్ రాజమండ్రి పార్లమెంటు, అసెంబ్లి నియోజక వర్గాలలో పోటి చేసిన అభ్యర్థులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. సంబంధిత నియోజక వర్గాల పార్లమెంటు, అసెంబ్లి నియోజక వర్గాల సమక్షంలోనే సీల్ వెయ్యడం జరిగింది.

**ఓటింగ్ వివరాలు :** రాజమండ్రి సిటీ మొత్తం ఓటర్లు .. 267484. ఇవిఎమ్ ద్వారా పోలైన ఓట్లు.. 178456, పోస్టల్ బ్యాలెట్ ద్వారా 2848 ఇతర జిల్లాల్లో 403 వెరసి 3251

# నన్నయ్యలో భద్రంగా ఉన్న నేతల జాతకాలు

**రాజమహేంద్రవరం, మే 14(ఆంధ్రపత్రిక):** సార్వత్రిక ఎన్నికల సందర్భంగా పోలింగ్ ప్రక్రియ ముగియడంతో బ్యాలెల్ బాక్స్‌లు రాజానగరంలోని నన్నయ్య విశ్వవిద్యాలయంలో కేటాయించిన గదుల్లో భద్రపర్చారు. దేశంలో మరికొన్ని రాష్ట్రాల్లో ఇంకా 3 విడతల్లో జరగాల్సిన ఎన్నికల నేపథ్యంలో జూన్ 4వ తేదీన బ్యాలెట్ బాక్సులను లెక్కిస్తారు. అప్పటివరకూ వాటికి భద్రపర్చేందుకు తూర్పు గోదావరి జిల్లాలోని ఏ సెగ్మంట్స్‌లోని బ్యాలెట్ బాక్సులను ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయంలోని కేటాయించిన స్టోర్ రూమ్‌లో వాటిని భద్రపర్చారు. ఒక్కొక్క అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా బ్యాలెట్ యూనిట్స్ నన్నయ్య యూనివర్శిటీకి చేరుకుంటున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఎన్నికలు సోమవారం అర్ధరాత్రి వరకూ కొనసాగడంతో వాటిని మంగళవారం తెల్లవారు జామున ఆయా సామాగ్రిని తరలిస్తున్నారు. సోమవారం అర్ధరాత్రివరకూ కొనసాగిన పోలింగ్ పక్రియ ముగిసిన తదుపరి ఆయా నియోజకవర్గాల నుంచి సెక్టార్ వారీగా పోలింగ్ సిబ్బంది నిర్ణీత పత్రాలను ఆర్వో పరిశీలన అనంతరం నిర్ణీత అధికారులకు అందజేస్తున్నారు. జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ కే.మాధవీలత నన్నయ్య యూనివర్శిటీ చేరుకుని అసెంబ్లీ వారీగా నియోజకవర్గాలు నుంచి రిసెప్టన్ కేంద్రానికి వస్తున్న పోలింగ్ సామాగ్రిని ప్రత్యక్షంగా పర్యవేక్షణ చేపట్టారు.

**తూర్పు గోదావరి జిల్లాలో ఓటింగ్ సరళి..**

సార్వత్రిక ఎన్నికల సందర్భంగా తూర్పు గోదావరి జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు రాజమండ్రి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఆయా పోలింగ్ కేంద్రాల్లో నమోదైన ఓటింగ్ సరళి ఈ విధంగా ఉంది.

తూర్పు గోదావరి జిల్లాలోని రాజానగరం నియో జకవర్గంలో అత్యధికంగా 86.16శాతం ఓట్లు పోలవగా అత్యల్పం గా రాజమండ్రి సిటీలో 66.72 ఓట్లు మాత్రమే పోలయ్యాయి.

తూర్పు జిల్లాలోని పోలింగ్ శాతం వివరాలు ఇలా ఉన్నాయి.

| నియోజకవర్గం | ఓటింగ్ శాతం |
|---|---|
| 1. అనపర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో | - 83.78 |
| 2. రాజానగరం | - 86.16 |
| 3. రాజమండ్రి సిటీ | - 66.72 |
| 4. రాజమండ్రి రూరల్ | - 72.99 |
| 5. కొవ్వూరు (ఎస్సీ) | - 85.69 |
| 6. గోపాలపురం (ఎస్సీ) | - 80.31 |
| 7. నిడదవోలు | - 85.10 |

# జగన్ విదేశీ పర్యటనకు కోర్టు అనుమతి

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికల ప్రచారం, వ్యూహాలతో బిజీబిజీగా గడిపారు. ఈ నేపథ్యంలో జగన్‌కు ఆయన కుటుంబంతో గడిపేందుకు కూడా తీరిక లేకుండాపోయింది. ఇప్పుడు ఎన్నికల పోలింగ్ ముగిసిపోవడంతో ఇక కౌంటింగ్ వరకూ విశ్రాంతి లభించింది. దీంతో ఆయన కుటుంబంతో కలిసి విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. అయితే అక్రమాస్తుల కేసులో బెయిల్ పై ఉన్న ఆయన విదేశీ టూర్ కు అనుమతిపై సీబీఐ కోర్టు ఇవాళ నిర్ణయం తీసుకుంది. అక్రమాస్తుల కేసులో గతంలో ఇచ్చిన బెయిల్ షరతుల్లో భాగంగా విదేశాలకు వెళ్లాలంటే కోర్టు అనుమతి తప్పనిసరి. దీంతో జగన్ ఎన్నికలకు ముందే హైదరాబాద్ సీబీఐ కోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన కోర్టు..సీబీఐ అభిప్రాయం కోరింది. సీబీఐ మాత్రం సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అక్రమాస్తుల కేసులో కీలక విచారణ జరుగుతున్న సమయంలో జగన్ విదేశాలకు వెళ్లిపోతే ఇబ్బంది అని అభ్యంతరం తెలిపింది. దీంతో సీబీఐ కోర్టు నిర్ణయం వాయిదా వేసింది. ఇవాళ హైదరాబాద్ సీబీఐ కోర్టు.. జగన్ విదేశీ పర్యటనకు అనుమతి ఇస్తూ నిర్ణయం తీసుకుంది. కుటుంబ సభ్యులతో కలిసి ఈ నెల 17 నుంచి జూన్ 1 వరకూ విదేశాల్లో పర్యటించేందుకు ఆయనకు అనుమతి ఇచ్చింది. లండన్ తో పాటు యూరప్ దేశాల్లో కుటుంబ సభ్యులతో ఆయన పర్యటించబోతున్నారు. లండన్ లో ఉన్న కుమార్తె వద్దకు వెళ్లి అక్కడి నుంచి మిగతా దేశాలకు వెళ్లే అవకాశం ఉంది. అయితే ఎన్నికల కౌంటింగ్ కు మూడు రోజుల ముందు ఆయన రాష్ట్రానికి తిరిగి రానున్నారు.

# కవితకు మరోమారు నిరాశ

(మొదటిపేజీ తరువాయి)

కస్టడీని మాత్రం పొడగించింది. మంగళవారంతో జుడీషియల్ కస్టడీ ముగిసినప్పటికీ మే 20వ తేదీ వరకు పొడగిస్తూ ఢిల్లీలోని సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం రౌస్ అవెన్యూ కోర్టు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మంగళవారం కీలక విచారణ జరిగింది. కవితకు మరో 14 రోజుల పాటు జ్యుడీషియల్ కస్టడీ పొడగించాలని కోర్టును ఈడీ కోరింది. 8 వేల పేజీలతో సప్లిమెంటరీ చార్జిషీట్ దాఖలు చేశామని ఈడీ తెలిపింది. దీంతో జుడీషియల్ కస్టడీని పొడగిస్తూ కోర్టు నిర్ణయం తీసుకుంది. ఈడీ దాఖలు చేసిన సప్లిమెంటరీ చార్జిషీట్ పరిగణనలోకి తీసుకునే అంశంపై మే 20 న విచారణ జరుపుతామని రౌస్ అవెన్యూ కోర్టు పేర్కొంది.

# పిఠాపురంలో గెలుపు ఎవరిది..!

(మొదటిపేజీ తరువాయి)

దృష్టి పెట్టారు. ఏ ఇద్దరు కలిసినా పిఠాపురంలో ఎవరు గెలుస్తారని మాట్లాడుకుంటున్నారు. పిఠాపురంలో కూటమి నుంచి పవన్ కల్యాణ్ పోటీ చేశారు. వైసీపీ నుంచి వంగా గీత బరిలో నిలిచారు. పిఠాపురం ఫలితాలపై టీడీపీ నేత వర్మ కీలక వ్యాఖ్యలు చేశారు. పిఠాపురంలో జనసేన గెలిచి తీరుతుందని వర్మ అన్నారు. నటుడు నాగబాబు పిఠాపురం ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. గెలుపు పక్కా అని.. మెజారిటీ అనేది తర్వాత విషయమన్నారు. గెలుపు అనేది ఎలాగైనా గెలుపే, గెలిచిన తర్వాత ఏం చేస్తాం అనేది ముఖ్యం తప్ప ఎంతతో గెలిచే మనది ముఖ్యం కాదన్నారు. మెజార్టీ ఎంతైనా గెలుస్తామని నమ్మకం ఉందని నాగబాబు స్పష్టం చేశారు. స్వేచ్ఛపూరితమైన వాతావరణం కోసం డెమొక్రటిక్ అయిన పాలన కోసం ప్రజలంతా కలిసి వైసీపీని దింపేయాలని కంకణం కట్టుకున్నారన్నారని పేర్కొన్నారు. ఎర్రకండువ అనేది జనసేన జెండా కాదన్నారు. పవన్ కళ్యాణ్ ఎర్రజెండా వేసుకుంటున్నారు కాబట్టి దానికి అంత పాపులారిటీ వచ్చిందని చెప్పారు. అయితే పిఠాపురంలో పవన్ కల్యాణ్ గెలుపు ఖాయమని జనసేన కార్యకర్తలు బలంగా చెబుతున్నారు. రాజకీయ విశ్లేషకులు కూడా పవన్ కల్యాణ్ గెలిచి అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. జూన్ 4న ఎవరు గెలుస్తారో తెలిపోతోంది. అంతుకు ముందు అంటే జూన్ 1న ఎగ్జిట్ పోల్స్ రానున్నాయి.

# ఓటమి భయంతో దాడులు

**అమరావతి,మే 14 (ఆంధ్రపత్రిక):** చంద్రగిరి తెదేపా అభ్యర్థి పులివర్తి నానిపై వైకాపా మూక దాడిని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య ఎన్నికల వ్యవస్థలో గెలుపు ఓటములు సహజమని.. అపజయం తప్పదనే సంకేతాలతో వైకాపా తన ఫ్యాక్షన్ విష సంస్కృతికి తెరలేపిందని మండిపడ్డారు. 'పద్మావతి మహిళ యూనివర్సిటీలో స్ట్రాంగ్ రూమ్ పరిశీలించేందుకు వచ్చిన పులివర్తి నానిపై వైకాపా మూక దాడి దిగ్భ్రాంతికి గురిచేసింది. నాని అన్నతో మాట్లాడాను. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని సూచించాను. పోలీసులు వైకాపా మూకలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను' అని లోకేశ్ ఎక్స్(ట్విటర్‌లో)లో పోస్టు పెట్టారు.

# ఇప్పటికే 270 సీట్లు గెలిచేసాం?

(మొదటిపేజీ తరువాయి)

పైగా సీట్లలో గెలుపు సాధించడమే లక్ష్యంగా ఈ ఎన్నికల్లో తాము పోరా డుతున్నామని పశ్చిమ బెంగాల్లోని బాంగావ్‌లో మంగళవారం నాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ చెప్పారు. ఇంతవరకూ నాలుగు విడతల పోలింగ్ పూర్తయింది. 380 సీట్లకు ఎన్నికలు జరిగాయి. బెంగాల్‌లో కూడా 18 సీట్లకు ఎన్నికలు పూర్తయ్యాయి. 380 సీట్లలో ప్రధాని మోదీ 270 సీట్లు గెలుచుకోవడం ద్వారా సంపూర్ణ మెజారిటీని సాధించారని నేను కచ్చితంగా చెప్పగలను. 400కు పైగా సీట్లు గెలుచుకోవడమే మా లక్ష్యం అని అమిత్‌షా అన్నారు. సీఏఏపై మమతా బెనర్జీ అపోహలు వ్యాప్తి చేస్తున్నారని, ఈ చట్టం కింద మతువా తెగల వారు పౌరసత్వం పొందుతారని ఆయన హామీ ఇచ్చారు. సీఏఏ కేంద్ర ప్రభుత్వ చట్టమైనందున దానిని అమలు కాకుండా మమతా బెనర్జీ ఎంతమాత్రం అడ్డుకోలేరని స్పష్టం చేశారు. శరణార్థులైన సోదరులకు దేశ పౌరసత్వం లభించకుండా ఈ ప్రపంచంలో ఏ శక్తీ ఆప లేదన్నారు. ఇది మోదీ ఇచ్చిన వాగ్దానమని గుర్తుచేశారు. పౌరసత్వం అనేది కేంద్ర ప్రభుత్వానికి ఉన్న విశిష్ఠ అధికారమే కానీ, రాష్ట్ర ప్రభుత్వాలది కాదనే విషయం మమతా బెనర్జీ గుర్తుంచు కోవాలన్నారు.

# చివరి నిముషం బిల్లులను ఆపండి

(మొదటిపేజీ తరువాయి)

జగన్ సొంత కాంట్రాక్టర్లకు చెల్లిస్తున్నారని లేఖలో చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సొంత కాంట్రాక్టర్లకు నిధులు విడుదల చేసేందుకు సిద్ధమైంది. నిబంధనలకు విరుద్ధంగా ఈ బిల్లుల విడుదల జరగబోతోంది. కొద్దిరోజుల క్రితం ఎన్నికల కోడ్ ప్రకటనకు ముందు బినామీ కాంట్రాక్టర్లకు, పెద్ద ఎత్తున కాంట్రాక్టర్లకు నిధులు విడుదల చేశారు. ఎన్నికల కోడ్‌కు నెలల ముందు డీబీటీ పథకాలకు ముఖ్యమంత్రి అధికారికంగా బటన్ నొక్కినా గడువులోపు లబ్దిదారుల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదు. ఎన్నికల కోడ్‌కు ముందే బటన్ నొక్కిన పథకాలకు సంబంధించిన నిధులు ఎందుకు జమకాలేదో చెప్పాలని కూడా కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది.అప్పులపైనే ఆధారపడి రోజువారీ రాష్ట్ర ప్రభుత్వం నడుస్తోందన్న విషయం మీకు తెలిసిందే. ప్రభుత్వ నిర్వహణ కోసం భారత రిజర్వ్ బ్యాంకు, బ్యాంకుల నుంచి తరచూ ఓవర్ డ్రాఫ్ట్‌కు వెళ్లింది. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు, పీఎఫ్, మెడికల్ రీయింబర్స్‌మెంట్ వంటి వాటిని కూడా చెల్లించకుండా ప్రభుత్వం బకాయిలు పెట్టింది. ఆరోగ్య శ్రీకి చెల్లించాల్సిన బకాయిలు చెల్లించకపోవడంతో సేవలు నిలిపేస్తామని ఆస్పత్రి యాజమాన్యాలు చెబుతున్నాయి. ఫైనాన్స్ కమిషన్ ద్వారా పంచాయతీ రాజ్‌కు చెందాల్సిన నిధులను సైతం ప్రభుత్వం దారి మళ్లించింది. రుణాలు కింద తెచ్చిన రూ.4 వేల కోట్లు, బాండ్ల ద్వారా రూ.7000 కోట్లు ప్రభుత్వం సమీకరించింది. ఈ నిధులన్నీ ప్రభుత్వం ఉద్యోగులకు, పంచాయతీలకు, ఆరోగ్య శ్రీ కింద ఆస్పత్రులకు చెల్లించకుండా అనుకూల కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించేందుకు ప్రయత్నం చేస్తోంది. రాజకీయ స్వార్థం కోసం చేసే ఇలాంటి పనులతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉంది. ప్రభుత్వ కుటిల యత్నాలను వెంటనే అరికట్టేందుకు సీఎం జగన్ బినామీ కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకుండా మీరు ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని గవర్నర్‌ను చంద్రబాబు కోరారు. లబ్దిదారులకు మేలు చేసే డీబీపీ పథకాలకు నిధులు చెల్లించేలా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించాలి.

# ఏపీలో పెరిగిన పోలింగ్ శాతం

**అమరావతి, మే 14 (ఆంధ్రపత్రిక):** రాష్ట్రంలోని కొన్ని చోట్ల రాత్రి 2 గంటల వరకూ పోలింగ్ కొనసాగినట్లు ఏపీ ఎన్నికల ప్రధానాధికారి ముకేశ్‌కుమార్ మీనా వెల్లడించారు. సోమవారం రాత్రి 12 గంటల వరకు దాదాపు 78.25 శాతం పోలింగ్ నమోదైందని తెలిపారు. 1.2శాతం పోస్టల్ బ్యాలెట్‌తో కలిపి మొత్తం 79.4శాతం ఓటింగ్ నమోదయ్యే అవకాశం ఉందని చెప్పారు. మంగళవారం మధ్యాహ్నం తర్వాత పూర్తి వివరాలు వస్తాయన్నారు. సుమారు 81 శాతం పోలింగ్ నమోదవ్వొచ్చని అంచనా వేస్తున్నామని తెలిపారు. 2019 ఎన్నికల్లో 79.2 శాతం పోలింగ్ నమోదైందని గుర్తు చేసిన ఆయన.. 0.6శాతం పోస్టల్ బ్యాలెట్ తో కలిపి మొత్తం 79.8 శాతం నమోదైందని అన్నారు.మరోవైపు జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ పోటీ చేసిన కాకినాడ జిల్లా పిఠాపురం నియోజక వర్గంలో 86.87 శాతం పోలింగ్ నమోదైంది.పురుషులు 1,03,604 మంది, మహిళలు 1,01,762 మంది, ఇతరులు ముగ్గురు ఓట్లు వేశారు. మొత్తం 2,36,409 ఓట్లకు గానూ 2,05,369 ఓట్లు పోలయ్యాయి.

# తగ్గిన బంగారం ధరలు

(మొదటిపేజీ తరువాయి)

మంగళవారం స్వల్పంగా బంగారం ధరలు దిగి వచ్చాయి. ఈరోజు తులంపై రూ.10 తగ్గగా, కిలో వెండిపై రూ.100 తగ్గింది. దీంతో దేశవ్యాప్తంగా బంగారం ధరలు ఎలా ఉన్నాయంటే.. హైదరాబాద్ నగరంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 67,140 ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.73,240కు చేరుకుంది. ఇక, కిలో వెండి ధర రూ.89,900గా ఉంది.దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.67,290 ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.73,350గా ఉంది.

# వారణాసిలో మోదీ నామినేషన్

(మొదటిపేజీ తరువాయి)

కార్యాలయంలో నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ స్థానం నుంచి ప్రధాని వరుసగా మూడోసారి పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. నామినేషన్ కార్యక్రమంలో పలువురు ఎన్డీఏ నేతలు పాల్గొన్నారు. భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తదితరులు మోదీ వెంట రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వచ్చారు. దీనికి ముందు కాశీలోని దశాశ్వమేధ ఘాట్ వద్ద ప్రధాని పూజలు నిర్వహించారు. అక్కడే క్రూజ్ షిప్‌లో పర్యటించారు. కాలభైరవ ఆలయంలో పూజల్లో పాల్గొన్నారు. సోమవారం సాయంత్రం యోగితో కలిసి మోదీ.. ఆరు కిలోమీటర్ల మేర భారీ రోడ్‌షో నిర్వహించిన సంగతి తెలిసిందే. అనంతరం కాశీ విశ్వనాథుడి ఆలయంలో పూజలు చేశారు. రాత్రి ఇక్కడే బస చేశారు. నామినేషన్ నిమిత్తం మోదీ పర్యటన ఏర్పాట్లను హోంశాఖ మంత్రి అమిత్‌షా, సీఎం యోగి ఆదిత్యనాథ్ పర్యవేక్షించారు. ఆ పార్టీ సీనియర్ నేత సునీల్ బన్సల్ చాలా రోజుల నుంచి వారణాసిలో ఉండి పనులను చక్కబెట్టారు. ఇక, ఈ రోజు ఉదయం మోదీ 'ఎక్స్' వేదికగా ఒక ఎమోషనల్ వీడియోను షేర్ చేశారు. కాశీతో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఏడో విడతలో జూన్ ఒకటిన ఈ స్థానానికి పోలింగ్ జరగనుండగా.. నామినేషన్ దాఖలు చేయడానికి గడువు నేటితో ముగియనుంది. ఇక్కడ ప్రధానిపై కాంగ్రెస్ నుంచి యూపీ రాష్ట్ర పార్టీ శాఖ అధ్యక్షుడు అజయ్‌రాయ్ నిలబడిన సంగతి తెలిసిందే. మోదీపై ఈయన పోటీ చేయడం వరుసగా మూడోసారి కావడం గమనార్హం. 2014లో ప్రధాని తొలిసారి ఇక్కడ పోటీ చేయగా.. 56శాతం ఓట్లతో విజయం సాధించారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన అజయ్ రాయ్‌కి కేవలం 75వేల ఓట్లు దక్కాయి. ఆమ్ ఆద్మీ తరఫున అరవింద్ కేజ్రీవాల్ రెండో స్థానంలో నిలిచారు. ఇక, 2019 ఎన్నికల్లో ప్రధానికి 63 శాతం ఓట్లు రాగా.. అజయ్‌రాయ్‌కి 14శాతం ఓట్లు దక్కాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వారణాసి లోక్ సభ స్థానం నుంచి నామినేషన్ దాఖలు చేశారు. వరసగా మూడోసారి ఇక్కడి నుంచి మోదీ బరిలోకి దిగారు. 2019, 2014లో కూడా వారణాసి నుంచి మోదీ పోటీ చేసి గెలుపొందిన సంగతి తెలిసిందే. నామినేషన్ వేసిన తర్వాత రుద్రాక్ష కన్వెన్షన్ సెంటర్‌లో పార్టీ కార్యకర్తలతో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. వారణాసిలో లోక్‌సభ అభ్యర్థిగా మరోసారి పోటీచేస్తున్న నరేంద్ర మోదీ సోమవారం ఆరు కిలోమీటర్ల మేర పట్టణంలో భారీ రోడ్‌షో నిర్వహించారు. విద్యా రంగ సంస్కర్త మదన్‌మోహన్ మాలవీయా విగ్రహానికి పూలమాల సమర్పించి యాత్రను ప్రారంభించారు. రోడ్‌షోలో ఆయన వెంట యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఉన్నారు. ప్రధానమంత్రికి ఆహ్వానం పలుకుతూ, కనీసం వంద చోట్ల స్వాగత తోరణాలు ఏర్పాటుచేశారు. కాషాయ దుస్తులు ధరించిన మహిళలు రోడ్డుకు అటు ఇటు పెద్దఎత్తున గుమిగూడి రోడ్‌షోకు స్వాగతం పలికారు. నరేంద్రమోదీపై పూలవర్షం కురిపించారు.దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికల వేడి కొనసాగుతున్న క్రమంలో సోమవారం 4వ దశ ఎన్నికలు ముగిసాయి. సార్వత్రిక ఎన్నికల్లో భాగం మరో కీలక ఘట్టానికి తెర లేచింది. మంగళవారం ప్రధాని నరేంద్ర మోదీ వారణాశిలో నామినేషన్ వేసారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ ఎన్డీఏ కూటమిలోని పార్టీల అధినేతలకు ఆహ్వానం అందించారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కూడా ఈ కార్యక్రమాని హాజరయ్యారు. మరికొన్ని గంటల్లో నామినేషన్ దాఖలు చేయనున్న క్రమంలో ప్రధాని మోదీ ట్విట్టర్ వేదికగా ఓ ఆసక్తికర వీడియోను పోస్ట్ చేశారు. వారణాసితో తనకు ఉన్న అనుబంధం గురించి వివరిస్తూ వీడియోను దేశ ప్రజలతో పంచుకున్నారు. ఈ వీడియోలో మోదీ తొలిసారి వారణాసిని ఎప్పుడు సందర్శించారు. ఎన్నికల ప్రచారాన్ని ఎలా ప్రారంభించారు. లాంటి వివరాలను పేర్కొన్నారు. ఇక బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత వారణాసి రూపురేఖలు ఎలా మారాయన్న విషయాన్ని ఇందులో సవివరంగా వివరించారు. ఇక వీడియోతో పాటు నరేంద్ర మోదీ.. 'కాశీతో నా అనుబంధం అద్భుతమైంది. సమగ్రమైంది, సాటిలేనిది. ఈ భావాన్ని మాటల్లో వ్యక్తీకరించలేను' అంటూ ఎమోషనల్ పోస్ట్ చేశారు.

# హైదరాబాద్‌కు తిరిగి ప్రయాణికుల రాక

**హైదరాబాద్,మే 14 (ఆంధ్రపత్రిక):** విజయవాడ –హైదరాబాద్ రహదారిపై మరోమారు వాహనాల రద్దీ కారణంగా ట్రాఫిక్ పెరిగింది. ఆంధ్రప్రదేశ్ లో జరిగిన ఎన్నికల్లో ఓటు వేసేందుకు హైదరాబాద్ సహా తెలంగాణ ప్రాంతాల నుంచి సొంతూళ్లకు వెళ్లిన వారు తిరుగు ప్రయాణమయ్యారు. సోమవారం సాయంత్రం నుంచే వాహనాల రాక మొదలయ్యింది. ఈక్రమంలో మంగళవారం ఉదయం నుంచి వాహనాల సంఖ్య భారీగా పెరిగింది. ఏపీలో ఓటింగ్ ముగియడంతో ఓటర్లు



తమ వాహనాలలో తెలంగాణకు తిరుగు ప్రయాణం కావడంతో హైదరాబాద్– విజయవాడ జాతీయ రహదారిపై సోమవారం సాయంత్రం నుంచి ఒక్కసారిగా రద్దీ పెరిగింది. ఓటు హక్కు వినియోగించుకుని ఏపీ నుంచి తిరిగివస్తున్న ఓటర్ల వాహనాలతో చౌటుప్పల్ పంతంగి టోల్ ఎ÷–లాజా వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఏపీతోపాటు కోదాడ, ఖమ్మం నుంచి అధిక సంఖ్యలో ఓటర్లు తిరిగివస్తున్న హైదరాబాద్ బాట పట్టారు. ఆఫీసులు, పనులు, వ్యాపారాలు ఉండటంతో సొంతూళ్లకు వెళ్లిన వారు ఒకేసారి తిరుగు ప్రయాణం కావడంతో విజయవాడ – హైదరాబాద్ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కాగా శనివారం, ఆదివారం హైదరాబాద్ నుంచి విజయవాడకు వాహనాలు క్యూ కట్టగా రహదారి కిక్కిరిసిపోయిన కిలోమీటర్ల మేర భారీ ట్రాఫిక్ జామ్ కావడం తెలిసిందే. తాజాగా సైతం అదే పరిస్థితి కనిపిస్తోంది. దాంతో పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహనాలు నెమ్మదిగా కదిలాయి. ఇదిలావుంటే హైదరాబాద్ మెట్రోకు కూడా తాకిడి పెరిగింది. హైదరాబాద్ మెట్రో రైళ్లు ప్రయాణికులతో కిక్కిరిసిపోతున్నాయి. సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేసేందుకు సొంతూళ్లకు వెళ్లిన వారు తిరిగిరావడంతో మెట్రోలో రద్దీ పెరిగింది. ప్రధానంగా ఎల్బీనగర్ నుంచి మియాపూర్ వైపు రైళ్లలో ఎక్కువ మంది ప్రయాణించారు. సాధారణంగా ప్రతి రోజూ ఉదయం 6 గంటలకు మెట్రో సేవలు ప్రారంభమవుతాయి. కానీ, మంగళవారం 5.30 నుంచే రాకపోకలు మొదలయ్యాయి. రద్దీ దృష్ట్యా మరిన్ని ట్రిప్పులు నడిపే అవకాశముంది.

# 13 ఎంపి స్థానాలు గెలవబోతున్నాం

(మొదటిపేజీ తరువాయి)

మీడియాతో చిట్‌చాట్ చేశారు.ఎవరి ఓట్లు నేతలు తీసుకుంటే ఎలక్షన్ అంచనా వేయొచ్చని అన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ 20 వేల మెజార్టీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.బీజేపీకి లోక్‌సభ ఎన్నికల్లో దేశం మొత్తం మీద 210 ఎంపీ సీట్లు కూడా దాటేలా లేదన్నారు. తెలంగాణలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 9 నుంచి 13 ఎంపీ స్థానాలు గెలుస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పోలింగ్ సరళిపై మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. సికింద్రాబాద్‌లో గతం కంటే పోలింగ్ మెరుగైందని, కాంగ్రెస్ అభ్యర్థికి కనీసం 20వేల మెజార్టీ వస్తుందన్నారు. ఆరేడు స్థానాల్లో భారాసకు డిపాజిట్లు కూడా రావు. మెదక్‌లో భాజపా మూడో స్థానంలోకి వెళ్లింది. ఏ పార్టీకి ఆ పార్టీ పనిచేసి ఉంటే అంచనా వేయడం సులువు. భారాస శ్రేణులు పూర్తి స్థాయిలో భాజపాకు పనిచేశాయి. భాజపాకు ఇవాళ ఫీడ్ బ్యాక్ తెప్పించుకుంటే 13 స్థానాలు వస్తాయని సమాచారం ఉంది. ఇంతటితో రాజకీయ కార్యకలాపాలు ముగిశాయి. ఇప్పటినుంచి పరిపాలనపై దృష్టి ఉంటుందన్నారు. రేపటి నుంచి పరిపాలనపై పూర్తిగా దృష్టి పెడుతామన్నారు. ధాన్యం కొనుగోలు రుణమాఫీపై దృష్టి పెడతామని వివరించారు. స్కూళ్లు ఓపెన్ అవుతాయి కాబట్టి వాటిపై దృష్టి పెడుతామని అన్నారు. రుణమాఫీ కోసం ఎఫ్ఆర్బీఎం పరిధిలో లోన్ తీసుకుంటామని చెప్పారు. ఇక రాజకీయం ముగిసిందని.. రాష్ట్రంలో తన దృష్టి పూర్తిగా పరిపాలనపైనే పెడుతానని తెలిపారు. ప్రతిపక్షాలు విమర్శలు ఏం అనుకున్న తాను పట్టించుకొనని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు కూడా పూర్తిగా ఇవ్వలేదని ప్రతిపక్షాలు అన్నాయని.. ఇప్పుడు రైతు బంధు నిధులు వేశాక మా క్రెడిట్ అని చెబుతున్నారని అన్నారు. అసెంబ్లీలో చర్చ చేసి ఏదైనా నిర్ణయం తీసుకుంటామని... లేదంటే అఖిలపక్షం పెడుతామని చెప్పారు. రేషన్ షాపుల్లో నేరుగా రైతుల నుంచి కొనుగోలు చేసి పంచుతామని స్పష్టం చేశారు. సామాన్యులు కొనుగోలు చేసే 9 వస్తువులు రైతుల నుంచి కొనుగోలు చేసి ఇస్తామన్నారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం ఇస్తామని హామీ ఇచ్చారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ప్రజలకు ఇస్తామని మాటిచ్చారు. స్టేట్‌కు ఏం కావాలో వాటిని అమలు చేసేలా చూస్తామని అన్నారు. రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రైతు రుణమాఫీ, సమస్యలు, విద్యా సంవత్సరం మొదలుకానుంది, సన్నబియ్యం సరఫరా, పుస్తకాలు, యూనిఫామ్ తదితర అంశాలపై సమీక్ష చేస్తా. ఫార్మర్ వెల్ఫేర్ కార్పొరేషన్ ఏర్పాటుచేసి దానికి ఆదాయం సమకూర్చుతాం. దాని ద్వారా రుణం తీసుకుని రైతు రుణమాఫీ చేస్తాం. రైతుకు పెట్టుబడి, గిట్టుబాటు ధరలపై ప్రత్యేక దృష్టి ఉంటుంది. రేషన్ దుకాణాల ద్వారా గతంలో మాదిరి ఎక్కువ వస్తువులు తక్కువ ధరకు ఇస్తాం. ఏయే వస్తువులు ఇవ్వొచ్చో పరిశీలించి నిర్ణయిస్తాం. ధాన్యం కొనుగోలు విషయంలో మిల్లర్లు రైతులకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని సీఎం స్పష్టం చేశారు.

# తిరుపతిలో తీవ్ర ఉద్రిక్తత..

(మొదటిపేజీ తరువాయి)

జిల్లాల్లో అరాచకాలు, అల్లర్లకు పెద్ద ఎత్తున పాల్పడింది. మంగళవారం ఈవీఎం స్ట్రాంగ్ రూంల వద్ద పలు అవకతవకలకు ప్లాన్ చేసినట్లు సమాచారం. స్ట్రాంగ్ రూంల వద్ద భద్రతగా ఉన్న తెలుగుదేశం పార్టీ నేతలపై వైసీపీ నేతలు దాడులకు పాల్పడ్డారు. తాజాగా చంద్రగిరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానిపై వైసీపీ నేతలు హత్యాయత్నానికి పాల్పడ్డారు.నానితో పాటు ఆయన సతీమణి పులివర్తి సుధారెడ్డిపై కొంతమంది వైసీపీ శ్రేణులు దాడికి పాల్పడ్డారు. పద్మావతి మహిళా యూనివర్సిటీలోని స్ట్రాంగ్ రూమ్ దగ్గర ఈ ఘటన చోటుచేసుకుంది. స్ట్రాంగ్ రూము వద్ద ఈవీఎంలను తారుమారు చేసే యత్నం జరుగుతున్నట్టు సమాచారం రావడంతో పులివర్తి నాని అక్కడకు వచ్చారు. ఈ సమయంలో వైసీపీ కార్యకర్తలు భారీగా ఉండటం చూసిన నాని వారిని ప్రశ్నించారు. అయితే ఈ సమయంలో వారు ఒక్కసారిగా నానిపై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో నాని భద్రతా సిబ్బందికి గాయాలవ్వగా, కారు ధ్వంసమైంది. దాడిని నిరసిస్తూ కూటమి నేతలు వర్సిటీ ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళనకు దిగారు. పులివర్తి నాని కారు ధ్వంసం, గన్‌మెన్ ధరణికి తీవ్ర గాయాలయ్యాయి. 150 మందికిపైగా రాడ్లు, కత్తులతో వచ్చి దాడి చేసి భయాభ్రాంతకులకు గురిచేశారని ఎన్డీఏ కూటమి నేతలు ఆరోపించారు. నడవలూరు సర్పంచి గణపతి, రామాపురానికి చెందిన వైసీపీ నేత భాను అతని అనుచరుల ఆధ్వర్యంలో ఈ దాడి జరిగిందని వాపోయారు. ఈ ఘటనను చెవిరెడ్డి పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఓటమి భయంతోనే దాడులకు దిగారని విరుచుకుపడ్డారు. చెవిరెడ్డికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దాడికి పాల్పడిన వైసీపీ మూకలను అరెస్టు చేసే వరకు ఆందోళన విరమించేది లేదని కూటమి నేతలు, కార్యకర్తలు స్పష్టం చేశారు. దాడి సమాచారం తెలుసుకున్న ఎన్డీఏ కార్యకర్తలు మహిళా వర్సిటీ ప్రాంగణానికి చేరుకున్నారు. నిందితులు అక్కడే ఉన్నారనే సమాచారంతో పద్మావతి మహిళా వర్సిటీ చెట్టు పక్కల గాలింపు చర్యలు చేపట్టారు. దాడి జరిగిన ప్రాంతంలో ఉన్న ఓ కారులో వైసీపీ జెండాలు, మద్యం బాటిళ్లు, మారణాయుధాలు ఉండటంతో ఆ కారును ధ్వసం చేశారు.మహిళా విశ్వవిద్యాలయం ప్రాంగణంలో స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేసిన ప్రదేశంలో వైసీపీ నాయకులు మారణాయుధాలతో యథేచ్ఛగా తిరుగుతుంటే పోలీసులు ఏం చేస్తున్నారని నాని, కూటమి నేతలు ప్రశ్నించారు. ఈ ఘటనతో మహిళా వర్సిటీ ప్రాంగణం రణరంగంలా మారింది. భారీగా పోలీసు బలగాలు చేరుకుని పరిస్థితిని అదుపు చేశాయి. ఈ ఘటనతో స్ట్రాంగ్ రూం వద్ద భద్రతపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కాగా.. ఈ ఘటనపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసేందుకు టీడీపీ నేతలు సమాయత్తం అవుతున్నట్లు తెలుస్తోంది.

# పెరిగిన మామిడి ధరలు

(మొదటిపేజీ తరువాయి)

మామిడిపండ్ల రాక మొదలవడంతో డిమాండ్ ఏర్పడి ధరలు చుక్కల నంటుతున్నాయి. హైదరాబాద్‌లో బంగినపల్లి మామిడి పళ్లు కిలో కనీసం వందకు తక్కువగా అమ్మడం లేదు. దీనికితోడు ఎక్కడా పెద్దగా పండ్ల బండ్లు అమ్మకానికి రావడం లేదు. ఈ యేడు పంట దిగు బడులు తగ్గడం బంగినపల్లి, చెరకురసాలు, పందారకల్తీ.. ఇలా ఏ రకమైనా సరే ధర అందనంతగా ఉంది. విజయవాడ, కాకినాడ తదితర ప్రాంతాల్లో కాస్త పెద్దసైజువి బంగినపల్లి పరక రూ.500 పైనే చెబుతున్నారు. బేరం ఆడితే రూ. 450కు ఇస్తున్నారు. చెరకురసాలు, పందార కల్తీ పరక రూ.350 వరకూ చెబుతున్నారు. దీంతో ధనికవర్గాలకు తప్ప సామాన్యులకు మామిడిపండ్లు ఇప్పట్లో దొరికే పరిస్థితి లేదు. రాజమహేంద్రవరం కోరుకొండ రోడ్డులోని మార్కెట్‌యార్డు వద్ద ప్రతి ఏటా మామిడిపండ్ల మార్కెట్ జరుగుతుంది. రాజమహేంద్రవరం చుట్టుపక్కల ప్రాంతాలైన కోరుకొండ, నల్లగొండ, కోటి, గోకవరం, రంపయర్రంపాలెం, గంగంపాలెం, తిరుమలాయిపాలెం, జగ్గంపేట తదితర ప్రాంతాల నుంచి ఇక్కడకు మామిడిపండ్లు ఎక్కువగా తెస్తుంటారు. ఇక్కడ హోల్‌సేల్, రిటైల్‌గాను మామిడిపండ్లు విక్రయాలు జరుగుతుంటాయి. సైకిళ్లపై అమ్ముకునేవారు ఇక్కడి నుంచే కొనుగోలు చేస్తుంటారు. కొందరు చిరు వ్యాపారులు స్థానికంగా చిన్న చిన్న రాశులుగా పోసి మామిడిపండ్ల విక్రయాలు చేస్తుంటారు. అయితే హోల్‌సేల్ మార్కెట్‌లోనే ధరలు ఇలా మండిపోవడంతో మామిడిపండ్ల మామిడిప్రియులకు నిరాశ ఎదురవుతోంది. కొంత మంది మాత్రం ధర ఎలా ఉన్నా కనీసం పరక పండ్లయినా కొనుగోలు చేస్తున్నారు. మరో వారం, పది రోజులు పోతేనే కానీ ధరలు తగ్గే అవకాశం లేదని వ్యాపారులు చెబుతున్నారు. మామిడిపండ్ల సీజన్ ప్రారంభం కావాల్సి ఉండగా ఈ ఏడాది మే మొదటి వారంలోనే మార్కెట్లోకి మామిడిపండ్లు వచ్చాయి. తేనె మంచు విపరీతంగా కురవడంతో పూత మాడిపోయి దిగుబడులు తగ్గిపోయాయని మామిడి పండ్ల వ్యాపారులు చెబుతున్నారు. దీనివల్ల కూడా సీజన్ ఆలస్యమైనట్టు పేర్కొంటున్నారు. పూత మాడిపోయి దిగుబడి తగ్గడంతో ధరలు కూడా పెరిగాయని, మార్కెట్లోకి మామిడి పండ్లు ఎక్కువగా వస్తేనే ధంలు కాస్త తగ్గే అవకాశం ఉందని వీరు చెబుతున్నారు. ఈ ఏడాది ధరలు కొంచెం ఎక్కువగానే ఉంటాయని మామిడి వ్యాపారులు అన్నారు.

## కాల్వల నిర్వహణపై

# దృష్టి పెట్టండి

(మొదటిపేజీ తరువాయి)

కాలువలు, వాటికి సంబంధించిన డిస్ట్రిబ్యూటరీ వ్యవస్థలకు అవసరమైన నిర్వహణ, మరమ్మతులు వేసవి సమయంలో చేపట్టాలన్నారు. రాష్ట్రంలో ఎన్నికల హడావిడి ముగిసిన తరుణంలో మధ్యంతర ప్రభుత్వం ఈ అంశంపై జలవనరుల శాఖతో సమీక్షించాలని సూచించారు. ప్రభుత్వ అధికారులు కాలువలకు సంబంధించిన నిర్వహణ పనులపై దృష్టి సారించాలని జనసేనాని తెలిపారు. రాష్ట్రంలో ఏ పంట కాలువ చూసినా పూడిక చేరిపోయి, తుప్పలు, తూటి కాడలు పెరిగిపోయి ఉన్నాయన్నారు. కాలువలకు నీరు వదిలినా ప్రవాహం ముందుకు వెళ్ళే పరిస్థితి లేదన్నారు. చివరి ఆయకట్టుకు నీరు అందటం లేదన్నారు. గత యేడాది పశ్చిమ కృష్ణా డెల్టాలో పంటలు ఎండిపోవడానికి కాలువల నిర్వహణ సరిగా లేకపోవడమే కారణమన్నారు. రాష్ట్రంలో ఎక్కడికి వెళ్ళినా రైతాంగం నుంచి ఈ సమస్యపైనే ఎక్కువ విజ్ఞాపనలు వచ్చాయని తెలిపారు. జలవనరుల శాఖ యుద్ధ ప్రాతిపదికన కాలువలకు, లాకులకు మరమ్మతులు ఈ వేసవి ముగిసేలోగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రుతు పవనాలు ప్రవేశించేలోగా పనులు పూర్తయితేనే రైతాంగానికి మేలు జరుగుతుందని పవన్ కళ్యాణ్ అభిప్రాయపడ్డారు.

# ప్రసంగాలతో జాగ్రత్త

(మొదటిపేజీ తరువాయి)

విరుచుకుపడుతున్నాయి. ఈ క్రమంలోనే ప్రచార ఉపన్యాసాల విషయంలో అగ్ర నేతలకు ఎన్నికల సంఘం కీలక సూచనలు చేసింది. ఎన్నికల వేళ ఆయా పార్టీల అగ్ర నాయకుల నుంచి మంచి ప్రసంగాలను ఆశిస్తారని.. దీంతో వారు ఆమేరకు నడచుకోవాలని సూచించింది. దేశ సామాజిక నిర్మాణాన్ని దెబ్బతీయకుండా ఉండేందుకుగాను తదుపరి ప్రచారంలో తమ ప్రసంగాలను సరిదిద్దుకోవాల్సిన బాధ్యత వారిపై ఉందని స్పష్టం చేసింది. మార్చి 16న సార్వత్రిక ఎన్నికల ప్రకటన వెలువడిన వెంటనే దేశవ్యాప్తంగా ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చింది. ఈక్రమంలోనే ఎన్నికల కోడ్ అమలుపై ఈసీ తాజాగా తన రెండో నివేదికను విడుదల చేసింది. తమవద్ద నమోదైన 90 శాతానికిపైగా ఫిర్యాదులను పరిష్కరించినట్లు వెల్లడించింది. కాంగ్రెస్, భాజపాకు సంబంధించిన కొన్ని ఫిర్యాదులు మినహా ఆయా పార్టీల నుంచి వచ్చిన పెద్ద కేసులేవీ పెండింగ్‌లో లేవని తెలిపింది.

## ఎన్నికల అధికారుల్ని

# సంప్రదించారా?

(మొదటిపేజీ తరువాయి)

ఆరేళ్ల పాటు నిషేధం విధించాలని ఓ పిటిషన్ దాఖలైంది. అయితే.. దీనిని సుప్రీంకోర్టు మంగళవారం తోసిపుచ్చింది. ఇలాంటి వ్యవహారాలపై ఎన్నికల సంఘాన్ని సంప్రదించాలని న్యాయస్థానం సూచించింది. దీంతో.. ఆ పిటిషనర్ తన పిటిషన్‌ని ఉప సంహరించుకోవాల్సి వచ్చింది. ఫాతిమా అనే మహిళ ఆనంద్ ఎస్ జొంధాలే అనే న్యాయవాది ద్వారా ఈ పిటిషన్ దాఖలు చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా.. ప్రధాని మోదీ విద్వేషపూరిత ప్రసంగాలు చేశారని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. కాబట్టి.. ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం ప్రధాని మోదీపై ఆరేళ్లపాటు ఎన్నికల్లో పాల్గొనకుండా నిషేధం విధించాలని పిటిషనర్ డిమాండ్ చేశారు. అయితే.. ఈ పిటిషన్‌ను స్వీకరించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. జస్టిస్ విక్రమ్‌నాథ్, ఎస్‌సీ శర్మ నేతృత్వంలోని ధర్మాసనం.. ఈ విషయంపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని ఆదేశించింది. అసలు మీరు ఎన్నికల అధికారుల్ని సంప్రదించారా? మాండమస్ రిట్ కోసం మీరు ముందుగా అధికారుల్ని సంప్రదించాల్సి ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. ఈ నేపథ్యంలోనే పిటిషనర్ తన పిటిషన్‌ని ఉపసంహరించుకున్నారు. కాగా.. ఇంతకుముందు కూడా ఢిల్లీ హైకోర్టులో ప్రధాని మోదీకి వ్యతిరేకంగా ఇలాంటి పిటిషన్ దాఖలైంది. దాన్ని కూడా కోర్టు తిరస్కరించింది. ఈ వ్యవహారంపై పిటిషనర్ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశాడని, అది ఎన్నికల సంఘం పరిశీలనలో ఉన్నప్పుడు కోర్టుని ఆశ్రయించడం సరి కాదని న్యాయస్థానం పేర్కొంది. ఏ విధంగా చూసినా ఈ పిటిషన్ విచారణకు అర్హత లేదని పేర్కొంది.





ఒంగోలులోని మాగుంట కార్యాలయంలో ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఒంగోలు శాసనసభ అభ్యర్థి దామచర్ల జనార్దన్‌రావు మరియు జనార్దన్ బావ రవి కుమార్.

# ప్రజల సేవకే అంకితం

## ఎన్డీఏ- కూటమి నాయకులకు, కార్యకర్తలకు జిల్లా ఓటరు మహాశయులకు మాగుంట కృతజ్ఞతలు

**ఒంగోలు, మే 14 (ఆంధ్రపత్రిక) :** 2024 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి - బీజెపి - జనసేన పార్టీల కూటమి గెలుపుకోసం నాకు తోడుగా వుండి, అన్ని విధాలుగా సహకరించి ఒంగోలు పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గా లలో ప్రచార కార్యక్రమాలలో మండుటెండలను లెక్కచేయక పాల్గొని విశేష కృషి చేసినందుకు కూటమి శాసనసభ అభ్యర్థులకు, నాయకులకు మరియు కార్యకర్తలకు పేరు పేరున నా కృతజ్ఞతలు.ప్రజల కష్టాలను రూపుమాపడానికి నిరంతరం శ్రమించిన మీరు ప్రజల ఆశీర్వాదంతో అఖండ విజయాన్ని కైవసం చేసుకుంటారని ఆశిస్తున్నాను. ప్రచార పర్వంలో ప్రతి గ్రామంలో ఘన స్వాగతం పలికి, అడుగడుగునా బ్రహ్మరథం పట్టిన ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను.ప్రజా సేవకోసం మొదలైన మాగుంట కుటుంబ రాజకీయ పర్వం, తరాలు మారిన ప్రకాశం జిల్లా ప్రజల సేవకే అంకితమై, ఎల్లప్పుడూ మీకు తోడుగా ఉంటుందని తెలియజేస్తున్నాను. అలాగే, 13-05-2024 తేదీన జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావీయక, ఎంతో సంనయంతో మీరు మరియు ప్రజలందరూ సహకరించి, ప్రశాంతంగా పోలింగు జరుగుటకు తోడ్పడినందుకు మీకు అభినందనలు తెలుపుచున్నాను. అలాగే, మీరందరు పోలింగులో పాల్గొని, విధి నిర్వహణలో పాల్గొన్న ప్రభుత్వ సిబ్బందికి మరియు పార్టీల నాయకులకు సహకరించి, పోలింగు సమయం దాటిన తదుపరి కూడా ఎంతో ఓపికతో గంటల తరబడి క్యూలలలో వుండి ఓటింగులో పాల్గొన్నందుకు కృతజ్ఞతలు తెలియజేయుచున్నాను.

# మూడంచెల్లో ఈవీఎంల భద్రత కట్టుదిట్టం

- ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా 27 స్ట్రాంగ్ రూమ్‌ల్లో ఏర్పాట్లు
- ప్రజలు, రాజకీయ పక్షాల పూర్తి సహకారంతో జిల్లాలో ప్రశాంతంగా పోలింగ్
- జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు





**విజయవాడ మే 14 (ఆంధ్రపత్రిక) :** ప్రజలు, రాజకీయ పక్షాల పూర్తి సహకారంతో జిల్లాలో పోలింగ్ ప్రక్రియ విజయవంతంగా ముగిసిందని.. ఈవీఎంలు, ఇతర సామగ్రిని స్ట్రాంగ్ రూమ్‌ల్లో మూడంచెల భద్రత మధ్య భద్రంగా ఉంచినట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు.ఇబ్రహీంపట్నం, జూపూడిలోని నోవా, నిమ్రా కళాశాలల ప్రాంగణంలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు, సెగ్మెంట్లకు సంబంధించి 27 స్ట్రాంగ్ రూమ్‌లు ఏర్పాటు చేశారు. మంగళవారం ఉదయం ఇక్కడి స్ట్రాంగ్ రూమ్‌ల్లో ఈవీఎంలను ఉంచి, గదులకు సీల్ వేసే ప్రక్రియ ఎన్నికల సాధారణ పరిశీలకులు మంజూ రాజ్‌పాల్, అభ్యర్థుల మధ్య జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఆధ్వర్యంలో జరిగింది. అనంతరం కలెక్టర్ డిల్లీరావు మీడియాతో మాట్లాడారు. నోవా, నిమ్రా కళాశాలల మూడు క్యాంపస్‌ల్లో నాలుగు భవంతుల్లో స్ట్రాంగ్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. క్లోజ్డ్ వాహనాలు, కట్టుదిట్టమైన భద్రత మధ్య రిసెప్షన్ కేంద్రాలు, ఇంటర్మీడియెట్ స్ట్రాంగ్ రూమ్‌ల నుంచి ఈవీఎంలను తీసుకొచ్చి శాశ్వత స్ట్రాంగ్ రూమ్‌ల్లో భద్రపరచడం జగిందన్నారు. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా సింగిల్ డోర్, విండోస్, వెంటిలేటర్లు, డబుల్ లాకింగ్ ఉండేలా చూసినట్లు తెలిపారు. వాటర్ లీకేజీకి ఆస్కారం కూడా పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అదే విధంగా అగ్ని ప్రమాదాలు గానీ, విద్యుదాఘాతాలు కానీ సంభవించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు వివరించారు. రెండు తాళాలకు సంబంధించి ఒకటి కలెక్టర్ ప్రతినిధి వద్ద, మరొకటి ఆర్‌వో వద్ద ఉంటుందన్నారు. సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్స్ (సీఏపీఎఫ్), రాష్ట్ర పోలీసు బలగాలతో పాటు సీసీటీవీల నిఘా ఉంటుందన్నారు. సీసీటీవీల ద్వారా ఏర్పాటు చేసిన ప్రత్యేక మానిటరింగ్ వ్యవస్థను అభ్యర్థులు చూసుకోవచ్చన్నారు. ఇందుకు వారికి అనుమతి ఉంటుందని, పాస్‌లు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రతిరోజూ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్‌లు కూడా సందర్శించి.. అంతా పరిశీలిస్తారని.. రిటర్నింగ్ అధికారులు కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారని తెలిపారు. రెండు, మూడు రోజుల్లో కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తిచేయనున్నట్లు కలెక్టర్ ఎస్.డిల్లీరావు వెల్లడించారు. కార్యక్రమంలో డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, విజయవాడ తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల ఆర్‌వోలు బీహెచ్ భవానీ శంకర్, ఇ.కిరణ్మయి, అభ్యర్థులు తదితరులు హాజరయ్యారు.

# వైకాపా వరుస దాడులపై ఆందోళన

## మాచర్ల, చంద్రగిరి, తాడిపత్రి ఘటనలు దారుణం చర్యలు తీసుకోవాలని డిజిపిని కోరిన చంద్రబాబు



**అమరావతి, మే 14 (ఆంధ్రపత్రిక) :** తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, వారి ఆస్తులపై వైకాపా వరుస దాడులు, విధ్వంసాలపై తక్షణం చర్యలు తీసుకోవాలని ఆ పార్టీ అధినేత చంద్రబాబు డిమాండ్ చేశారు. మాచర్ల, చంద్రగిరి, తాడిపత్రి ఘటనలపై డీజీపీతో ఆయన మాట్లాడారు. పోలింగ్ తర్వాత ప్రణాళికాబద్ధంగా మాచర్లలో వైకాపా ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి దాడులకు పాల్పడుతున్నారని ఫిర్యాదు చేశారు. మాచర్లలో వందలమంది ప్రైవేటు సైన్యంతో జరుపుతున్న దాడులను అరికట్టడానికి అదనపు బలగాలను పంపాలని కోరారు. అన్ని గ్రామాల్లో పోలీస్ పికెట్లు ఏర్పాటుచేయాలని, దాడులకు పాల్పడుతున్న వారిని అరెస్టు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనేక జిల్లాల్లో పోలింగ్ అనంతరం జరుగుతున్న దాడులను ప్రస్తావించి, శాంతిభద్రతల పరిరక్షణకు తక్షణం చర్యలు తీసుకోవాలని చంద్రబాబు డిమాండ్ చేశారు. మంగళవారం మధ్యాహ్నం చంద్రగిరి నియోజకవర్గ కూటమి అభ్యర్థి పులివర్తి నానిపై వైకాపా శ్రేణులు దాడికి పాల్పడ్డాయి. తిరుపతిలోని పద్మావతి మహిళా వర్సిటీలో స్టాం÷%-%రగ్ రూమ్ పరిశీలనకు వెళ్లి తిరిగి వస్తుండగా.. నానిపై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో నాని భద్రతా సిబ్బందికి గాయాలవ్వగా, కారు ధ్వంసమైంది. దాడిని నిరసిస్తూ తెదేపా నేతలు వర్సిటీ ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు.

మరోవైపు పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలో వైకాపా మూకలు మరోసారి రెచ్చిపోయాయి. పోలింగ్ రోజు విధ్వంసం సృష్టించిన ఆ పార్టీ శ్రేణులు ఇవాళ కూడా దాడుల పరంపరను కొనసాగించాయి. మంగళవారం మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పేటసన్నెగండ్ల గ్రామానికి వెళ్తూ మధ్యలో కారంపూడిలో ఆగారు. ఈక్రమంలో ఒక్కసారిగా తెదేపా కార్యాలయంపై దాడికి దిగారు. కార్యాలయంలోని ఫర్నిచర్‌ను ధ్వంసం చేసి, సమీపంలో ఉన్న వాహనాలను ధ్వంసం చేశారు. రోడ్డు పక్కన తెదేపా నేత జానీబాషా వాహనానికి నిప్పు పెట్టారు. దాడులను ఆపేందుకు యత్నించిన కారంపూడి సీఐ నారాయణస్వామిపై కూడా దాడికి తెగబడ్డారు. పట్టణంలో తీవ్ర భయానక వాతావరణం సృష్టించారు.

# లబ్ధిదారులకు ఇవ్వాల్సిన రూ.14 వేల కోట్లు ఇచ్చేయండి

## అమరావతి బాలకోటయ్య విజ్ఞప్తి



**అమరావతి, మే 14 (ఆంధ్రపత్రిక) :** ఎన్నికల నిబంధనలను పురస్కరించుకుని ఎలక్షన్ కమిషన్ అభ్యంతరాలు నేపథ్యంలో ఆగిపోయిన రూ. 14 వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం వెంటనే నవరత్నాల లబ్ధిదారులకు విడుదల చేయాలని అమరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాలకోటయ్య ప్రభుత్వ ముఖ్య కార్యదర్శిని కోరారు. మంగళవారం ఆయన మీడియాకు ప్రకటన విడుదల చేశారు. ఈ ఏడాది జనవరి నుంచి మార్చి వరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆరుసార్లు బటన్ నొక్కారని, వైఎస్ఆర్ రైతు సబ్సిడీ, వైఎస్ ఆర్ ఆసరా, విద్యా దీవెన, ఇబీసీ నేస్తం వంటి పథకాల ద్వారా దాదాపు 75 లక్షల మంది లబ్ధిదారులకు రూ. 14 వేల కోట్లు అందాల్సి ఉందన్నారు. ఎన్నికల షెడ్యూల్ నేపథ్యంలో ఈ మొత్తం డబ్బుల విడుదల ఆగిపోయాయిందని తెలిపారు. లబ్ధిదారులకు డబ్బులు అందకుండా ప్రతిపక్ష పార్టీ నాయకుడు చంద్రబాబు అడ్డుకుంటున్నారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సభలలో కూడా పెద్ద ఎత్తున ప్రచారం కూడా చేశారని చెప్పారు. ఎన్నికలు ముగిసినందున లబ్ధిదారులకు డబ్బులు ఇచ్చేందుకు ఎలాంటి అభ్యంతరాలు ఉండవని చెప్పారు. ఈ డబ్బులను వైసీపీ కాంట్రాక్టర్లకు, తాబేదాలకు బిల్లులు రూపేణా అందజేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి చొరవ తీసుకుని లబ్ధిదారులకు అందాల్సిన డబ్బులను వెంటనే విడుదల చేయాలి బాలకోటయ్య కోరారు.

# తిరుపతిలో పరిస్థితి అదుపులో ఉంది

## పులివర్తి నానికి ఆస్పత్రిలో చికిత్స తిరుపతి ఎస్పీ కృష్ణకాంత్ పటేల్



**తిరుపతి, మే 14 :** చంద్రగిరి తెదేపా అభ్యర్థి పులివర్తి నానిపై దాడి ఘటన నేపథ్యంలో తిరుపతి ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ రంగంలోకి దిగారు. పద్మావతి మహిళా వర్సిటీకి చేరుకుని ఘటనా స్థలిని పరిశీలించారు. పరిస్థితిని సమీక్షించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దాడిలో గాయపడిన పులివర్తి నాని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, క్షేమంగానే ఉన్నట్టు తెలిపారు. యూనివర్సిటీ వద్ద 144 సెక్షన్ అమల్లో ఉందని చెప్పారు. ఈవీఎంలు భద్రపర్చిన స్టాంగ్ రూమ్ వద్ద మూడంచెల భద్రత ఏర్పాటుచేశామని వెల్లడిరచారు. పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని, నిందితులను గుర్తించి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మంగళవారం మధ్యాహ్నం చంద్రగిరి నియోజకవర్గ కూటమి అభ్యర్థి పులివర్తి నానిపై వైకాపా శ్రేణులు దాడికి పాల్పడ్డాయి. తిరుపతిలోని పద్మావతి మహిళా వర్సిటీలో స్టాంగ్ రూమ్ పరిశీలనకు వెళ్లి తిరిగివస్తుండగా.. నానిపై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో నాని భద్రతా సిబ్బందికి తీవ్ర గాయాలవగా, కారు పూర్తిగా ధ్వంసమైంది. దాదాపు 150 మందికిపైగా వైకాపా కార్యకర్తలు రాడ్లు, కత్తులతో వచ్చి దాడి చేశారని తెదేపా నేతలు ఆరోపించారు. నడవలూరు సర్పంచి గణపతి ఆధ్వర్యంలో దాడి జరిగిందని పేర్కొన్నారు. ఈ ఘటనను చెవిరెడ్డి పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఓటమి భయంతోనే దాడులకు దిగారని ధ్వజమెత్తారు. చెవిరెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దాడికి పాల్పడిన వైకాపా మూకలను అరెస్టు చేసే వరకు ఆందోళన విరమించేది లేదని స్పష్టం చేశారు.





మంగళవారం విజయవాడ సమీపంలోని ఇబ్రహీంపట్నంలోని ఓ కళాశాలలో సాధారణ ఎన్నికల సందర్భంగా స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పోలీసులు నిఘా పెట్టారు.

ఆంధ్రపత్రిక ఫోటోలు : సి.హెచ్.విజయభాస్కర్

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com